18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
మంగళవారం | 28 జనవరి 2025 | పేజీలు 11

## పోలీసు సిబ్బంది సంక్షేమం పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తా :ఎస్పీ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లాలో సాయుధ దళం నందు విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ లక్ష్మీపతి అనారోగ్యంతో మృతి చెందగ వారి కుటుంబానికి ఆర్థిక చేయూతనిచ్చిన జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన రాజు ఈ ఆర్థిక సహాయాన్నిఅందజేస్తూ, పోలీసు కుటుంబానికి తన సానుభూతిని తెలిపారు. పోలీసు సిబ్బంది సంక్షేమం ఎల్లప్పుడూ తమ ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేసారు. అనారోగ్యంతో మరణించిన కానిస్టేబుల్ సతీమణి సరితకి ఐఆర్‌ఫండ్ కింద రూ.1లక్ష చెక్కును అందజేశారు. విధి నిర్వహణలో తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహి



స్తున్న పోలీస్ కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. పోలీసులకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన తక్షణమే పోలీసులు తమ నోటీసులో పెట్టాలన్న జిల్లా ఎస్పీ కోరారు. జిల్లా పోలీస్ సంక్షేమానికి ఇలాంటి కార్యక్రమాలు చేయాలో వాటిని చేసే విధంగా చర్యలు చేసుకుంటాను. ఈ కార్యక్రమానికి సురేష్‌బాబు, బిసెక్షన్ సూపరింటెండెంట్ వెంకటేశు, పోలీస్‌అధికారుల సంఘం అధ్యక్షులు ఎం.సోమశేఖర్‌రెడ్డి దివంగత పోలీసు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# దోస్త్ మేరా దోస్త్

## ఖాకీ.. రౌడీషీటర్ చట్టాపట్టాల్.!!

6వ నంబర్ జాతీయ రహదారి పక్కన డాబా కేంద్రంగా సెటిల్మెంట్లు

అక్రమ సంపాదనే లక్ష్యంగా చేతులు కలిపిన మరి కొందరు జీడీలు



- పోలీసుల అండదండతో ఓ రెండు నెలల క్రితమే ఆ షీటర్ ఓ యువకుడిని దారుణ హత్య
- ఆ డాబాలో మహిళలతో నిత్య వ్యభిచారం
- గొర్రెల సంత వద్ద పెట్రేగిన గుండాట, బిల్లాటా, జూదంతో జల్సాలు
- నెలకు అక్రమ సంపాదన రూ.30లక్షలు పైమాటే
- బాధిత అన్నదాతల ఫిర్యాదులను లెక్క చేయని ఉన్నతాధికారులు
- ఇలాగే వదిలేస్తే కూటమి ప్రభుత్వానికి జనం గూటమి దెబ్బలే
- వీరి ఫోన్ రికార్డులు పరిశీలిస్తే అక్రమ బంధం నిగ్గు తేలుతుంది

**తిరుపతి, మేజర్‌న్యూస్:**

వామ్మో... ఈ రౌడీ షీటర్ ఆ పోలీస్ బాసుల దోస్త్ మేరా దోస్త్ అంటూ ఖాకి "రౌడీషీటర్" చట్టపట్టాల్ అన్న నానుడి బంధాన్ని మరింత పటిష్టం చేస్తున్నారు. అక్రమంగా రూ.కోట్లు ఎలా సంపాదించాలో తమను చూసి నేర్చుకోవాలంటూ పోలీసులు సవాల్ విసురుతున్నారు. వీరిరువురి నెల కలెక్షన్ ఎంతో తెలుసా అక్షరాల రూ.30లక్షలు పైమాటే. సెటిల్మెంట్లకు అడ్డాగా డాబా కేంద్రాలను చేసుకుని ఉన్నతంగా కొందరు పోలీసు అధికారుల అండదండలతో వారి కనుసనల్లోనే స్థానికంగా పలు డాబాల్లో మహిళలతో నిత్యం వ్యభిచారం మొదలు, గొర్రెల సంత వద్ద గుండాటా, బిల్లాటా, జూదంకు అన్నదాతలను ఎరవేస్తూ పలువురు రైతన్నల జీవితాలను ఛిద్రం చేశారు. వీరి ఆగడాలకు అడ్డుకట్ట వేసే ఉన్నతాధికారి కనుచూపుమేరలో కనపడకపోవడంతో ఎందరో అన్నదాతలు పలుమార్లు స్థానికంగా ఉన్నతాధికారులకు ఎన్ని ఫిర్యాదులు చేసిన వారి వేదన అరణ్య రోదనగా మారుతుంది. ఆ రౌడీషీటర్స్ అక్కడి పోలీసులకు ఉన్న సత్సంబంధాల కారణంగా ఆ ప్రాంత ప్రజలు భయం గుప్పెట్లో బతుకుతున్నారని అత్యంత విశ్వసనీయ సమాచారం. పోలీసులు నేరగాళ్ల మధ్య సంబందాలు వీరి ఫోన్ సిడిఆర్‌లు పరిశీలిస్తే

మిగతా 2లో

# సతాయిస్తున్న సర్వర్..

## అయితే... టన్నుకు రూ.150.!

అధికారుల మాయాజాలం



డీలర్ల ఆందోళన.. అధికార పార్టీలోనూ లుకలుకలు

**గూడూరు, మేజర్‌న్యూస్:**

వాళ్లు... వీరైన వేళ మారని పరిస్థితుల మధ్య సిలికా వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. ఏడు నెలలుగా సిలికా వ్యాపారం లేక ఇబ్బందులు పడుతున్న సిలికా వ్యాపారులకు అనుమతులు ఇస్తున్నట్లు తీపి కబురు వచ్చినా సర్వర్ సతాయిస్తోందంటూ నాలుగు రోజులుగా ఒకటీ.. రెండు అనుమతులు ఇస్తూ తిప్పుకుంటుండడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొత్తప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకున్న వ్యాపారులు ఎటూ తేల్చుకోలేని పరిస్థితిల్లోకి వెళ్లిపోయారు. మరోపక్క అధికార పార్టీలోనూ ఈ వ్యవహారంపై అంతర్గత కుమ్ములాటలు ప్రారంభమైనట్లు తెల్సింది. గత ప్రభుత్వంలో సిలికా వ్యాపారాన్ని కబ్జా చేసిన వైసిపి అధినేత జగన్మోహన్‌రెడ్డి అనుయాయులు వారు చెప్పిందే వేదం సాగింది. ఆ సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న సిలికా వ్యాపారులు ఒకింత ఆగ్రహం... ఆందోళన మధ్య తీవ్రంగా వ్యతిరేకించారు. వాళ్లు అనుకున్నట్లు మార్పు చోటు చేసుకున్నా వ్యాపార పరిస్థితుల్లో

మిగతా 2లో

## కనకదుర్గ గోల్డ్‌లోన్ బ్యాంక్‌లో ఘరానా మోసం




**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ రోడ్లో ఉన్న కనకదుర్గ గోల్డ్ లోన్ బ్యాంకులో ఘరానా మోసం జరిగినట్లు యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేశారు. యాజమాన్యం వివరణ మేరకు పట్టణంలోని కొంతమంది ప్రజలు నమ్మకముతో తమ బ్యాంకులో బంగారు తాకట్టుపెట్టి డబ్బులు తీసుకున్నారని, ఈ బంగారంను బ్యాంకులో పనిచేస్తున్న ఐదుగురు సిబ్బంది నకిలీ గోల్డ్ పెట్టి ఒరిజినల్ బంగారు సుమారు 2కోట్ల 80లక్షలు రూపాయల బంగారుతో సిబ్బంది ఉడయించారని, అయినా తాకట్టుపెట్టిన సిబ్బంది ఎటువంటి భయానికి గురి కానవసరం లేదని, వారికి మా బ్యాంక్ అండగా ఉంటుందన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## శ్రీపద్మావతి అమ్మవారి ఆలయ పరిసరాల్లో ఈఓ ఆకస్మిక తనిఖీలు

8లో





## జిల్లాలోని గీత కుల, ఉప కులాలకు మద్యం షాపుల కేటాయింపుపై నోటిఫికేషన్

2లో

## బ్రాండ్ ఇమేజ్ దిశగా ఆంధ్రప్రదేశ్

**సాకారం కానున్న స్వర్ణాంధ్ర విజన్ 2047**

**పరిశ్రమల స్థాపనకు స్వర్గధామంగా ఏపీ**

**11.73 లక్షల పెట్టుబలను సాధించిన కూటమి ప్రభుత్వం**

**రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కృషిని కొనియాడిన**

**చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:**

ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచి,"స్వర్ణాంధ్ర విజన్ 2047" కలను సాకారం చేసే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు ముందుకు సాగుతున్నారని చిత్తూరు పార్ల మెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద రావు కొనియాడా రు. 11.73 లక్షల కోట్ల పెట్టుబలను సాధించి.., ఏపీని పరిశ్రమల స్థాపనకు స్వర్గ ధామంగా మార్చిన ఘనత ఏపీ సీఎం చంద్రబాబుకే దక్కిందని తెలిపా రు. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు,



రాష్ట్ర ఐటి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బృందం నాలుగు రోజుల దావోస్ పర్యటన విజయవంతం కావడం పై చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ సోమవారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, పెట్టుబడులను ఆకర్షించి, రాష్ట్రంలో పరిశ్రమలను నెలకొల్పి, నిరుద్యోగ సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపడంతో పాటుగా... దేశ ఔన్నత్యాన్ని చాటే విధంగా.., ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అభివృద్ధివైపు అడుగులేయించాలనే.. దృఢ సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ అండ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బృందం పర్యటన దావోస్లో కొనసాగిందన్నారు. ప్రపంచం లోని ప్రముఖ సంస్థల సీఈవోలు-అధిపతులతో, పలు దేశాల ప్రతినిధులతో చర్చలు జరిపిన చంద్రబాబు బృందం.., మరోవైపు రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సుల్లో విరామం లేకుండా పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.., ఆంధ్రప్రదేశ్ బ్రాండ్?ను కార్పొరేట్ దిగ్గజాల్లో బలంగా నాటారని చెప్పారు. రాష్ట్రంలోని వనరులతో పాటు నైపుణ్యం కలిగిన మానవవనరులు, పౌరసేవల్లో టెక్నాలజీ వినియోగం, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తదితర అంశాలను సీఎం బృందం కార్పొరేట్ దిగ్గజాలముందుంచి, వారిని ఆకర్షించడంలో సఫలీకృతమైందని తెలియజేశారు. వివిధ రంగాలకు చెందిన దాదాపు 15 ప్రపంచ అత్యున్నత వాణిజ్య సంస్థల అధిపతులతో సమావేశమై ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించారని ఆయన పేర్కొన్నారు. ఇన్నోవేషన్ హబ్‌లు - ఇంక్యుబేటర్ల ఏర్పాటు, స్విస్ వెట్ తరహాలో రాష్ట్రంలో ప్లంబింగ్ ల్యాబ్‌ల ఏర్పాటుకు, శిక్షణ కార్యక్రమాలకు 'స్విస్‌మెన్' కంపెనీ ముందుకు రావాలని ముఖ్యమంత్రి కోరడం ఆయన దూర దృష్టికి నిదర్శనం అన్నారు. రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌కు గ్లోబల్ హబ్‌గా మార్చడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు.

### బిల్‌గేట్స్‌తో భేటీ అయిన సీఎం

బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఫర్ హెల్త్ ఇన్నోవేషన్, డయాగ్నోస్టిక్స్ ప్రారంభించాలని కోరడం సీఎం చంద్రబాబు నాయుడి పాలనా దక్షితకు నిదర్శనం అన్నారు. 2019 నుంచి రాష్ట్రంలో చిన్నాభిన్నమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ఏపీ సీఎం చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసి, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిలా కాకుండా సీఎం చంద్ర బాబు నాయుడు ప్రజలకు జవాబుదారీగా పాలన కొనసాగిస్తున్నారని చెప్పారు. 2 లక్షల కోట్ల పెట్టుబడిను రాష్ట్రానికి తీసుకొచ్చి, జనవరి 8న పలు ప్రాజెక్టులకు దేశ ప్రధాని నరేంద్ర మోడీచే శంకుస్థాపన చేయించారని గుర్తు చేశారు. ఐదు లక్షల కోట్ల పెట్టుబడులతో ఇప్పటికే రాష్ట్రానికి చేరుకున్న 50 కంపెనీలు తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నాయని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు వెల్లడించారు.

## దోస్త్ మేరా దోస్త్...

# ఖాకీ.. రౌడీ షీటర్ చట్టా పట్టాల్!!

(మొదటిపేజీ తరువాయి)

తేటతెల్లం అవుతాయి. వీరి వ్యవహారంపై ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కళ్ళు తెరకపోతే కొండంత చెడ్డ పేరు మూట కట్టుకోవడం ఖాయమని ఆ ప్రాంతపు పలువురు ప్రముఖులు హెచ్చరిస్తున్నారు. ఖాకీ రౌడీషీటర్ చట్టా పట్టాల్ మరిన్ని వివరాల్లోకి వెళ్తే... తిరుపతి జిల్లా గూడూరు- చిల్లకూరులలో ఆ రౌడీషీటర్ నేర సామ్రాజ్యం పోలీసుల సహకారంతో మూడు పువ్వులు ఆరు కాయలుగా తయారైంది. స్థానికంగా ఉన్న కొందరు పోలీసులతో సత్సంబంధాలు కలిగి సెటిల్మెంట్లు అసాంఘిక కార్యకలాపాలకు తెరలేపారని తెలిసింది. మామూళ్ల మత్తులో పోలీసులు వ్యవస్థను సర్వ నాశనం చేస్తున్నారు. ఇప్పటికే రౌడీషీటర్ ప్రభావానికి గురైన యువత పలు గ్రామాలతోపాటు పట్టణంలో ఉన్న కళాశాలల విద్యార్థులు చెడు మార్గం పడుతున్నారు. ఇక ఈ రౌడీ షీటర్ విషయానికి వస్తే గత రెండు నెలల క్రితం ఓ యువకుడిని దారుణంగా హత్య చేశాడు. అయినా ఆ రౌడిషీటర్ కి అక్కడి పోలీసులు స్టేషన్లోనే రాచ మర్యాదలు చేయడం విశేషం. ఇదే కాదు చిల్లకూరు మండలం నాంచారంపేట హత్యలో కూడా ఈయన అనుచరు లకు ప్రమేయం ఉందని సమాచారం. ఈ ఒకటే కాదు ఏకంగా హత్యలు, ఘర్షణలు వంటి ఏడు సంఘటనలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈయనదే ప్రముఖ పాత్ర. ఇక ప్రత్యేకంగా ఈయన నేరాలు ఘోరాలు చెప్పనవసరం లేదు. డాబాల్లో మహిళలతో నిత్యవ్యభిచారం మొదలు, గొర్రెల సంతలో అసాంఘిక కార్యకలాపాలు, చిల్లకూరు పోలేరమ్మ జాతరలోను ఆ ఆటలతో దోపిడీ పోలీసులకు మామూళ్లు, చిట్టమూరు మండలంలో తిరుణాలలో దోపిడీ ఆటలు, కోడి పందాలు, ఇలా ఒక్కటేంటి ఆయన ఏం చేసినా స్థానికంగా ఉన్న ఉన్నత పోలీసు అధికారులు సైతం జి హుజూర్ అనే అంత స్థాయికి అక్కడి ఆ రౌడీషీటర్ ఎదిగిపోయాడని తెలిసింది.

ఇంకా ఇంకా చెప్పాలంటే పుట్టినరోజులు హంగామా.. హంగామాలో ఒక సిఐ ఇద్దరు ఎస్సైలకు అన్ని రకాల సంబరాలు, సంతోషాల్లో చిందేస్తారట. ఇప్పటికైనా ఉన్నతంగా ఉన్నత అధికారులు ఆ ప్రాంతంలో పోలీసులు నేరగాళ్లపై విచారణ జరిపి అదుపు చేయడంతో పాటు సామాన్య ప్రజలను, రైతులను కాపాడాలని పలువురు కోరుకుంటున్నారు. ఆ దోస్త్ మేరా దోస్తలలో గూడూరు ఎస్బి కానిస్టేబుల్‌కు కూడా మంచి సంబంధాలు ఉన్నాయని తెలుస్తోంది. ఇప్పటికీ గొర్రెల సంత వద్ద జూదం వారి ఆద్వర్యంలో విచ్చలవిడిగా సాగుతున్నా మామూళ్ల మత్తులో పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. పై వివరాలన్నింటినీ ఎంతో సాహసోపేతంగా మేజర్‌న్యూస్ నేటి దినపత్రిక సూర్య నెట్వర్క్ బృందం సేకరించిన సమాచారం ఇది. ఇలాంటి ఖాకీ రౌడీషీటర్ల చట్టా పట్టాలపై మరింత సమాచారంతో ఉన్నతంగా ఉన్నత స్థాయిలో అందరికీ తెలిసేలా వివరించే ప్రయత్నం చేస్తామని అందరికీ సవినయంగా తెలియజేస్తున్నాము.

# సతాయిస్తున్న సర్వర్... అయితే టన్నుకు రూ.150.!

(మొదటిపేజీ తరువాయి)

ఎటువంటి మార్పు లేక పోవడంపై మదన పడుతున్నారు. సిలికా వ్యాపారంలో గత ప్రభుత్వం అక్రమాలకు పాల్పడి భారీ ఎత్తున దోచుకుందని తనిఖీలు... విచారణ పేరుతో ఏడు నెలలుగా కాలయాపన సాగింది. ఎట్టకేలకు "కొత్త సీసాలో పాత సార" చందాన సిలికా వ్యాపారాన్ని "బిఎస్ఆర్ ఇన్‌ఫ్రా"కు కట్టబెట్టినట్లు తెల్సింది. సిలికా గనులను ఆ సంస్థకు కట్టబెట్టినా తమ యార్డుల్లో నిల్వలను విక్రయించుకునే అనుమతి కోసం అన్ని విధాలుగా ప్రయత్నాలు చేసి ఎట్టకేలకు సాధించారు. అయితే అనుమతులు జారీ చేయడంలో అధికారులు సాచివేత దోరణిపై డీలర్లు ఆవేదన చెందుతున్నారు. సిలికా గనుల ఉన్న వ్యాపారు లతోపాటు యార్డుల్లో కొనుగోలు చేసి నెలలు తరబడి వ్యాపారం లేక అగచాట్లు పడుతున్న తమను ఒకటిగా పరిగణించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నిస్తు న్నారు. అనుమతులు ఇస్తున్నట్లు చెపుతున్నా సర్వర్లు పనిచేయడం లేదు ఇన్ని రోజులు ఉన్నారు ఒకటి రెండు రోజులు ఆగలేరా అంటూ తిప్పుకుంటూ ఇబ్బందు లు పాల్పేస్తున్నారు. ఇదే సమయంలో మాకేంటి అన్న దానిపై ఎండిఎల్ వ్యాపారుల నుంచి వసూళ్ల కోసం సర్వర్ సతాయిస్తున్నట్లు కాల యాపన చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. యార్డుల్లో ఉన్న సిలికా ఖనిజం పరిమాణం మేరకు టన్నుకు రూ.150 వంతున ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు తెల్సింది. దీనిపై అదేమని ప్రశ్నిస్తే తమకు కోసం కాదని పైవాళ్లకు అంటూ సతాయిస్తు న్నట్లు వాపోతున్నారు. దీనికితోడు అన్నీ సక్రమంగా ఉన్నా కొందరు వ్యాపారులకు అనుమతులు ఇచ్చేందుకు పార్టీ రంగులు చూస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. మరోపక్క సిలికా వ్యాపారంలోకి అడుగు పెడుతున్న బిఎస్ఆర్ ఇన్‌ఫ్రా ప్రతినిధు లు కూడ కొందరు వ్యాపారుల (వైసిపి నాయకులు) మాటలకు లోబడి ఎండిఎల్ లీజుదారులపై ఒత్తిడి తీసుకు వస్తున్నట్లు తెల్సింది.

ఈ విధంగా చేయకుంటే వ్యాపారులు మీకు అనుకూలంగా ఉండరని గనులు కూడ కొందరు అప్పగించాల్సిన పరిస్థితులు ఉన్నాయని వారికి చెపుతున్నట్లు తెల్సింది. దీంతో ఈ వ్యవహారంపై అధికార పార్టీలోనే లుకలుకలు బయలు దేరినట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వంలో లాగ ఇబ్బందులు ఉండవని తాము కొన్ని సిలికా గనులు కొనుగోలు చేశామని ఇపుడు ఇలా చేస్తున్నారు ఏంటని గనుల ప్రాంతానికి దగరగా ఉన్న నెల్లూరు జిల్లాకు ,చెందిన ఒక ఎంఎల్ఏ నిలదీసినట్లు తెలుస్తోంది. ఈ ప్రభావం పార్టీపై కూడ పడుతుందని వాళ్లు ఆందోళన వ్యక్తం చేసినట్లు తెల్సింది. ఏది ఏమైనా సిలికా వ్యవహారం ఏ తీరానికి చేరుతుందో చూడాలి.

# జిల్లాలోని గీత కుల, ఉప కులాలకు మద్యం షాపుల కేటాయింపుపై నోటిఫికేషన్

### నోటిఫికేషన్ జారీ చేసిన ఎక్సైజ్ డీసీ విజయ శేఖర్

**చిత్తూరుబ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని గీతకుల, ఉపకులాలకు 2024-26 సంబంధించి కేటాయించనున్న మద్యం దుకాణాలకు సంబంధించి జిల్లాలో వారికి కేటాయించిన మద్యం దుకాణాలకు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ విజయ శేఖర్ నోటిఫికేషన్ జారీ చేశారు. ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ విజయ శేఖర్ పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా జిల్లాలో గీత కుల, ఉప కులాల కు సంబంధించి కేటాయించిన పది మద్యం షాపులకు సోమవారం నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ఇందులో ఈడి గలకు సంబంధించి ఏడు దుకాణాలు, గౌడ ఉప కులానికి సంబంధించి ఒకటి, గౌండ్ల ఉప కులానికి సంబంధించి ఒకటి, గౌడ్ ఉపకులానికి ఒకటి చొప్పున మద్యం దుకాణాలను కేటాయించడం జరిగిందన్నారు. అలాగే ఈ పది మద్యం దుకాణాలలో ప్రాంతాలవారీగా వారికి ఉప కులాల వారీగా కేటాయించడం జరిగిందని అందులో చిత్తూరు నగరపాలక సంస్థ, చిత్తూరు రూరల్, నగరి మునిసిపాలిటీ, పలమనేరు మున్సిపాలిటీ,పుంగనూరు మునిసిపాలిటీ ,గుడిపల్లి, వీ కోట లలో ఈడి గల కు, పాలసముద్రం గౌడ ఉప కులానికి, పెద్దపంజాణి గౌండ్లకు, వెదురుకుప్పం గౌడ్ ఉప కులాలకు కేటాయించడం జరిగిందన్నారు. ఈ మద్యం దుకాణాలకు సంబంధించి దరఖాస్తులను ఆన్లైన్, ఆఫ్లైన్, హైబ్రిడ్ పద్ధతి ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. దరఖాస్తులను 27 జనవరి 2025 నుండి 5 ఫిబ్రవరి 2025 సాయంత్రం ఐదు గంటలలోగా అందించాలన్నారు. దరఖాస్తు చేసుకునేవారు జిల్లా వాస్తవులై ఉండాలన్నారు. అలాగే కుల దృవ పత్రం, స్థానిక ధ్రువ పత్రం తప్పకుండా ఉండాలని తెలిపారు. మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసేవారు రెండు లక్షల రూపాయల నాన్ రిఫండ్ బల్ రుసుమును చెల్లించాలన్నారు. అలాగే పూరించిన దరఖాస్తులను చిత్తూర్ అర్బన్, రూరల్, కార్వేటి నగరం నగిరి పుంగనూరు, పలమనేరు, కుప్పం, పులిచెర్ల ఎక్సైజ్ కార్యాలయాలలో అందించాలన్నారు. అలాగే ఒక్కొక్కరికి ఒక దుకాణం మాత్రమే కేటాయించడం జరుగుతుందని ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ ఎక్సైజ్ విజయ శేఖర్ పేర్కొన్నారు. మద్యం దుకాణాలను ఆశించేవారు నిర్ణీత గడువులోగా దరఖాస్తులను చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ ఏఈఎస్ శ్రీనివాసులు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్.శ్రీనివాసులు పాల్గొన్నారు.



## నాగవల్లికి ఏసీపీగా పదోన్నతి

### ఘనంగా సత్కరించిన టౌన్ ప్లానింగ్ సిబ్బంది

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్ అధికారిగా పనిచేస్తున్న బొల్లవరం నాగవల్లి అసిస్టెంట్ సిటీ ప్లానింగ్ ఆఫీసర్‌గా పదోన్నతి పొందింది. పదోన్నతి పొందిన నాగవల్లిని గూడూరు మున్సిపాలిటీ నుండి రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ సిటీ ప్లానింగ్ ఆఫీసర్‌గా ప్రభుత్వం నియమించి. పదోన్నతి పొందిన బొల్లవరం నాగవల్లిని గూడూరు మున్సిపల్ కమిషనర్ కమీషనర్ అన్నవరం వెంకటేశ్వర్లు, సిబ్బంది ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ సర్వేయర్ రామకృష్ణ, టిపిబిఓ శ్రీను, రామన్, టౌన్ ప్లానింగ్ క్లర్క్ దీనరాజు ,సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా క్రీడా దినోత్సవం

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** పట్టణంలోని శ్రీగాయత్రి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సోమవారం క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రగతిసేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్‌కు విద్యార్థులు గౌరవవందనం సమర్పించారు. అనంతరం క్రీడాజ్యోతిని వెలిగించారు. కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడల్లో రాణించిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు ప్రభుత్వం కల్పించడం జరుగుతుందని తెలియజేశారు. వారి చేతుల మీదుగా క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శివకుమార్ రెడ్డి, పిఈటి చైతన్య, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ శాఖ ఏఈగా విజయలక్ష్మి

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండల ట్రాన్స్‌కో ఏఈగా విజయలక్ష్మి సోమవారం కొత్తగా బాధ్యతలు చేపట్టారు. విజయలక్ష్మి వాకాడు విద్యుత్ కార్యాలయంలోని సబ్ ఇంజనీర్‌గా పనిచేస్తూ పదోన్నతిపై ఏయిగా వాకాడుకు ఏడి చిన్నయ్య ఆధ్వర్యంలో బాధ్యతలు చేపట్టడం జరిగింది. నూతనంగా ఏఈగా బాధ్యతలు చేపట్టిన విజయలక్ష్మి మాట్లాడుతూ మండలంలోని ఎప్పటికప్పుడు పరివేక్షణలో ఉంటు రైతులకు, ఆక్వా రైతులుకు ప్రజలకు ఎలాంటి విద్యుత్ అంతరాయం కలగకుండా చూసుకుంటాన న్నారు. ఏడి చిన్నయ్య, ట్రాన్స్కో సిబ్బంది, స్థానిక నేతలు ఆమెకు అభినందనలు తెలిపారు.



## ఔట్ సోర్సింగ్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ 2025నూతన సంవత్సర క్యాలెండర్‌ను కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ముందుగా యూనియన్ నాయకులు జిల్లా కలెక్టర్‌కు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అమరావతి తిరుపతి జిల్లా అధ్యక్షుడు గోపీ నాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరుపతి జిల్లా కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.కె.కరిముల్లా, ప్రధానకార్యదర్శి పనబాక హేమంత్, కోశాధికారి జయశంకర్, యూనియన్ నాయకులు దేవా, శివ, చిన్నఅంకయ్య, గణేష్, బాబునాయుడు పాల్గొన్నారు.



## దళారులకు శ్రీకాళహస్తి పోలీసులు కౌన్సిలింగ్

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పరిసర ప్రాంతాల్లో శ్రీకాళహస్తికి వచ్చే భక్తులకు మాయ మాటలు చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నారని వచ్చిన సమాచారంపై అటువంటి చర్యలకు పాల్పడుతున్న వ్యక్తులను గుర్తించి వారందరినీ శ్రీకాళహస్తి పట్టణం సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.గోపి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణం పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చి కౌన్సిలింగ్ ఇచ్చారు. వారందరికీ భక్తులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని శ్రీకాళహస్తి డిఎస్పి నరసింహమూర్తి ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. దళారులను పిలిపించుకుని భవిష్యత్తులో అటువంటి చర్యలు చేయకూడదని, ఒకవేళ అట్లు చేసిన యెడల వారిపైన చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది.



## ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు తగలబెడుతున్న వన్‌టౌన్ పోలీసులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం నీలకంఠేశ్వర స్వామి గుడి ముందర గల కాళీ ప్రదేశంలో పారవేసిన ప్లాస్టిక్ వ్యర్థ పదార్థములు. కాళీ మద్యం సీసాలను శ్రీకాళహస్తి పట్టణం మునిసిపల్ సిబ్బంది సహాయంతో సేకరించి వాటిని అక్కడే కాల్చివేసి అక్కడ ఎవరు మద్యం సేవించకూడదు అనే ఒక హెచ్చరిక బోర్డును కూడా పెట్టడం జరిగింది అని శ్రీకాళహస్తి పట్టణ పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి కే.నరసింహమూర్తి, శ్రీకాళహస్తి ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## ప్రజా సమస్యలను పరిష్కరించడమే నగరపాలక లక్ష్యం

### అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజల నుండి వచ్చే వినతుల పరిష్కారమే మనందరి లక్ష్యమని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చరణ్‌తేజ్ రెడ్డి అన్నారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫోన్ ద్వారా 8 మంది, మరో 45మంది వినతులు ద్వారా సమస్యలను విన్నవించారని అదనపు కమిషనర్ తెలిపారు. ఇందులో ముఖ్యంగా టీడీఆర్ బాండ్లు ఇప్పించాలని, తాను వికలాంగుడని తన స్టాల్ తొలగించారు. న్యాయం చేయాలని, నగరంలో కుక్కల బెడద తగ్గించాలని, ఇంటి కొరకు నగదు చెల్లించాలని ఇల్లు మంజూరు చేయాలని, లేదా నగదు ఇవ్వాలని, జబ్బార్ లే ఔట్‌లో బోరు మరమ్మత్తులు చేయాలని, కోట కొమ్మల వీదిలో సెట్ బ్యాక్ లేకుండా కాలువపై నిర్మాణం చేస్తున్నారు ఆపాలని, ఉపాధ్యాయనగంలో రోడ్డు ఆక్రమించి పార్కింగ్ చేస్తున్నారని, రైల్వే కాలనీలో రోడ్డు మరమ్మత్తులు చేయాలని, అందరికీ ఇండ్లు పథకంలో పట్టా ఇచ్చి స్థలం చూపలేదని, లక్ష్మీపురం కూడలిలో గల శంకరంబాడి విగ్రహంకు మెట్లు ఏర్పాటు చేసి, సుందరీ కరణచేయాలని, ప్రకాశంరోడ్డులోని మున్సిపల్‌కాంప్లెక్స్‌లో మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, వీధివ్యాపారులకు గుర్తింపు ఇవ్వాలని, వారికి లైసెన్స్‌లు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్‌ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, ఉద్యానవనశాఖ అధికారి హరికృష్ణ, ఫైర్‌ఆఫీసర్ శ్రీనివాసులు రెడ్డి, డీఈలు, సూపరింటెండెంట్లు, శానిటరీ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు గ్రహీతలకు ఎమ్మెల్యే సన్మానం



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు అందుకున్న పలువురు అధికారులకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఘనంగా సత్కరించారు. ఉదయం నారాయణవనం తహశీల్దారు కార్యాలయానికి ఎమ్మెల్యే చేరుకొని అవార్డు అందుకున్న తహశీల్దారు జయరామ్‌కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అక్కడ నుండి పోలీస్ స్టేషన్‌కు చేరుకొని ఎస్సై రాజశేఖర్‌ను అభినందించి ఘనంగా సత్కరించారు. అలాగే పిచ్చాటూరు ఎంపీడీఓ మహమ్మద్ రఫీని, నాగలాపురం హెడ్ కానిస్టేబుల్ ఇమ్మానుయెల్‌లకు శాలువా కప్పి ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు అందురూ అద్భుతమైన పనితీరును కనపరచడం వల్లే నియోజకవర్గ అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంకల్పానికి దైవం ఆశీస్సులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే సృష్టించిన విధ్వంసం కారణంగా చతికిల బడ్డ అభివృద్ధిని గాడిలో పెట్టడానికి శక్తి వంచన లేకుండా కృషిచేస్తున్న బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సంకల్పానికి దైవం ఆశీస్సులు ఉండాలని బిసి విభాగం నాయకులు నెమళ్ళూరు బుజ్జి ప్రార్థించారు. గడచిన ఎన్నికలలో శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలు పొంది, గెలిచిన నాటి నుండి ప్రజల సంక్షేమం మరియు అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విశాల దృక్పథానికి దైవ బలం తోడుగా ఉండాలని రాపూరు మండలం, పెంచల కోనలో వెలసిన పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. తమ సుధీర్ రెడ్డి మంచి ఎమ్మెల్యే అని శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలు గర్వంగా చెప్పుకు నేలా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో అవినీతి, అక్రమాలకు అడ్డుకట్ట వేసి స్వామి వారి సంపదను కాపాడటమే కాక, స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వన్నియకుల సంక్షేమం అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, తిరుపతి పార్లమెంటు కార్యదర్శి యం.యస్.రెడ్డి, పేట బాలాజీ రెడ్డి, పద్మశాలి సాధికార సమితి తిరుపతి పార్లమెంటు నాయకుడు చింతగింజల సునీల్ పాల్గొన్నారు.



## చంద్రబాబు విజన్‌తోనే రాష్ట్రానికి పరిశ్రమలు



**గూడూరు, మేజర్‌న్యూస్:** చంద్రబాబు దూర దృష్టి...లోకేష్ పరిణిత చెందిన వ్యవహారంతోనే రాష్ట్రానికి పెట్టుబడులు విరివిగా వస్తున్నాయని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. సోమవారం ఉదయం గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నాయకులు మాట్లాడుతూ దావోస్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు లోకేష్ బాబు కలిసిన పారిశ్రామికవేత్తల పేర్లు కూడా మాజి ముఖ్యమంత్రికి అతని ముఠాకు పలకడం రాదని ఆరోపించారు. చంద్రబాబు విజన్కు మెచ్చి, అమలు చేస్తున్న విదానాలకు ఆకర్షితులై అనేక దేశ విదేశి కంపెనీలు, దిగ్గజ పారిశ్రామికవేత్తలు నేడు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు క్యూ కడుతున్నారని తెలిపారు. గత ఐదేళ్లల్లో తీసుకురాలేనన్ని పెట్టుబడులు తమ ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల్లోనే సాధించామన్నారు. బాబు పాలనలో పెట్టుబడులు పెట్టేందుకు, పరిశ్రమలు స్థాపించేందుకు ఆంధ్రప్రదేశ్ స్వర్గధామంగా మారిందని తెలిపారు. జేట్యాక్స్‌తో పారిశ్రామికవేత్తలను బెంబేలెత్తించి పారిశ్రామికాభివృద్ధిని గాలికి వదిలేశారుని ఆరోపించారు. 2014లో విభజనతో నష్టపోయిన రాష్ట్రాన్ని కాపాడేందుకు విశాఖలో 3సార్లు పెట్టుబడుల సదస్సును నిర్వహించి, దావోస్, దక్షిణ కొరియా వంటి దేశాల్లో పర్యటించి అన్ని రంగాల్లో కలిపి రూ.11.77లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చి ఏపీని బ్రాండ్ ఏపీగా తీర్చిదద్దినట్లు తెలిపారు. 2019లో వైసీపీ వచ్చాక 'బ్రాండ్ ఏపీ'గా ఉన్న మన రాష్ట్రాన్ని 'బిల్డప్ ఏపీ'గా మారిస్తే తిరిగి సన్‌రైజ్ ఏపీగా నేడు చంద్రబాబు మార్చారన్నారు. ఇప్పటికే రాష్ట్రానికి రూ.5లక్షల కోట్లకు పైగా పెట్టుబడులుతో సుమారు 50 కంపెనీలు రాష్ట్రానికి వచ్చాయన్నారు. ఒక్క జూమ్‌కాల్తోనే ఆర్సెలార్ మిట్టల్, నిప్పాన్ స్టీల్ కంపెనీతో మాట్లాడి రాష్ట్రానికి 1.46లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకువచ్చిన ఘనత నారాలోకేష్‌దని తెలిపారు. జనవరి 8న విశాఖలో రూ.2లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని మోది శంకుస్థాపన చేశారన్నారు. టీసీఎస్, బీపీసీఎల్, రిలైన్స్, గ్రీన్కో, ఆర్సెలార్ మిట్టల్, నిప్పాన్ స్టీల్, పీపుల్ టెక్ వంటి ఎన్నో పరిశ్రమలు ఇప్పటికే మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టబోతున్నాయన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు శ్రీనివాసులు, కిరణ్‌కుమార్, చెంచురామయ్య, అబ్దుల్ రహీమ్, వెంకటేశ్వర్లురాజు, సునీల్, జనార్ధన్‌రెడ్డి, శివకుమార్, భాస్కర్‌రెడ్డి, రవీంద్ర రెడ్డి, ఇజ్రాయేల్ కుమార్, పిల్లెళ్ల శ్రీనివాసులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వంలో అన్యాయం, అక్రమం దోపిడీలు రాజ్యమేలాయి

- 5,000 రూపాయల వలంటీర్ ఉద్యోగాలు ఇచ్చి ఉపాధి కల్పించామంటే ఎలా
- ప్రస్తుతం రాష్ట్రంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టడానికి సిద్ధమవుతున్నారు
- విలేకరుల సమావేశంలో గాలి భాను ప్రకాష్



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** గత ఐదేండ్లలో రాష్ట్రంలో అన్యాయం, అక్రమం, దౌర్జన్యం, దోపిడీ లు రాజ్యమేలిందని, దీంతో పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలు పెటుబడి పెట్టడానికి ఇబ్బందులు పడ్డారని, ఇది వైసీపీ ప్రభుత్వం ఘన చరిత్రని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఆరోపించారు. సోమవారం పుత్తూరులో ఆయన మీడియా తో మాట్లాడారు. రాష్ట్రంలో పరిశ్రమలు పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టడానికి సిద్ధమవుతున్నారని, ఆ విధంగా సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాన్, ఐటీ శాఖామంత్రి నారా లోకేష్ కారణమని చెప్పారు. నెలకు రూ.5 వేల రూపాయల జీతం తో వాలంటీర్ల ఉద్యోగాలు ఇచ్చి రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు ఇచ్చేసాం అనే చెప్పుకునే ఘన చరిత్ర వైసీపీదే నని ఆరోపించారు. రానున్న 5 సంవత్సరాలలో పరిశ్రమ అభివృద్ధి, మానవ అభివృద్ధి సూచిలో, ఉద్యోగావకాశాలు కల్పనలో, ఇన్ఫ్రాస్ట్రచర్ అభివృద్ధిలో రాష్ట్రం అభివృద్ధి పధంలో నడుస్తుందని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో రాష్ట్రానికి పరిశ్రమలు రావడానికి భయపడే విధంగా వైసీపీ చేసిందని, వచ్చిన పరిశ్రమలు సైతం పారిపోయే పరిస్థితి కల్పించారని ఆయన విమర్శించారు. దావోస్ లో సీఎం చంద్రబాబునాయుడు, ఐటీ మంత్రి నారా లోకేష్ కృషి ఫలితంగా రాష్ట్రానికి 4 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామిక వేత్తలు సిద్ధమవుతున్నారని గుర్తు చేశారు. రాష్ట్రాన్ని చంద్రబాబునాయుడు మరల అభివృద్ధి దిశగా అడుగులు వేసే విధంగా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. సీఎం, మంత్రి పొరిదాలను ప్రక్కన పెట్టి రాష్ట్ర ప్రగతి కోసం పెట్టుబడిదారుల దగ్గరకు వారే వెళ్లి చర్చలు చేస్తున్నారని తెలిపారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలో రావడమే పారిశ్రామికవేత్తలు సైతం రాష్ట్రంలో పెట్టబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నారని, గత వైసీపీ ప్రభుత్వంలో భూములు లాక్కోవడం, పోలీస్ కేసులు పెట్టడం, సెజ్ లు లాక్కోవడం వంటివి టీడీపీ ప్రభుత్వంలో లేదని తెలిపారు. రాష్ట్రంలో ప్రజలు భయందోళనలు లేకుండా స్వేచ్ఛగా ఉన్నారని, గత ప్రభుత్వంలో ఏది మాట్లాడిన, చివరకు సమస్య గురించి చెప్పినా రేషన్ కార్డు తీసివేయడం, పథకాలు రద్దు చేయడం, భయభ్రాంతులకు గురిచేయడం, పోలీసు కేసులతో బెదిరించడం వంటివి టీడీపీ ప్రభుత్వం చేయదని స్పష్టం చేశారు. పార్టీలకతీతంగా ప్రజలు స్వచ్ఛందంగా ప్రతి సమస్య దాని పరిష్కారం గురించి మాట్లాడుకునే విధంగా టీడీపీ ప్రభుత్వం అవకాశాలు కల్పిస్తున్నదని, రాజ్యాంగం కల్పించే హక్కులను గత వైసీపీ ప్రభుత్వం హరించిందని ఆరోపించారు. ఈ సమావేశం లో టిడిపి పట్టణ అధ్యక్షులు ఉగాది జీవరత్నాయుడు మాజీ ఎంపీపీ గంజి మాధవయ్య మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రతాపరాజు, ఎలుమలై, డివిస్ గణేష్, పుత్తూరు పట్టణ, రూరల్ నాయకులు పాల్గొన్నారు.

# మెగా హెల్త్ క్యాంప్‌కు మంచి స్పందన

- కార్యక్రమానికి హాజరై నిర్వాహకులను అభినందించిన ఎమ్మెల్యే భాను
- పేదలకు నిత్యావసరాలు పంపిణీ

**పలమనేరు, మేజర్‌న్యూస్:** రిపబ్లిక్ డే సందర్భంగా పలమనేరు పట్టణంలోని ఈద్గానందు సాయిరాం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సహకారంతో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్ కు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా పదిమందికి పైగా ప్రముఖ వైద్యులు వివిధ రకాల వ్యాధులకు టెస్టింగ్ లు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పలమనేరు శాసనసభ్యులు అమర్నాథరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అక్కడి సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా హెల్త్ క్యాంప్ నిర్వాహకులను ఆయన అభినందించారు. అదేవిధంగా పలమనేరు లారీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ మరియు ప్రభుత్వ ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలువురు కార్మికులకు నిత్యావసరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు యుగంధర్, శారదమ్మ, మల్లికార్జున రెడ్డిలతో పాటు లారీ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జిలానీ, టీడీపీ నాయకులు గిరిబాబు, ఖాజా, నాగరాజు, చాంద్ బాషా,సుబ్రహ్మణ్యం గౌడ్,సోమశేఖర్, మదన్, హనీఫ్, మాబాషా, హసేన్, క్రిష్ణ మూర్తి, అమానుల్లా, అఫ్రోజ్, బాబాజాన్, నదీం,అస్లాం,,సుధాకర్, లోకేష్,భాస్కర్ యాదవ్, సుబ్బు, శీనా,మోహన్ తదితరులు ఉన్నారు.



# పరిశ్రమలు స్థాపనకు స్వర్గధామిగా ఆంధ్రప్రదేశ్

- చంద్రబాబు విజన్ తోనే రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు
- ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి



**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పరిశ్రమల స్థాపనకు స్వర్గధామిగా మారిందని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు దావోస్ పర్యటన విజయవంతం కావడాన్ని హర్షిస్తూ సోమవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది అన్నారు. జగన్మోహన్ రెడ్డి చేసిన నిర్వాకానికి అంధకారంలోకి వెళ్ళిన పారిశ్రామిక రంగానికి కొత్త వెలుగులు తెచ్చేందుకు సీఎం చంద్రబాబు,నారా లోకేష్ లు రేయింబవళ్లు కష్టపడుతున్నారన్నారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో తీవ్రమైన చలిని సైతం లెక్కచేయకుండా రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవం తీసుకురావడానికి వారు పడిన శ్రమ సత్ఫలితాలనిస్తాయన్నారు. చంద్రబాబు విజన్ కు మెచ్చి అమలు చేస్తున్న పాలసీలకు ఆకర్షితులై దేశ విదేశీ కంపెనీలు పారిశ్రామికవేత్తలు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నారన్నారు. ఐదేళ్లలో జగన్ మోహన్ రెడ్డి తీసుకురాలేనన్ని పెట్టుబడులను రాష్ట్రం ఏర్పడిన ఏడు నెలల్లోనే మనం సాధించామని తెలిపారు. 2019లో వైసీపీ వచ్చాక బ్రాండ్ ఏపీ గా ఉన్న మన రాష్ట్రాన్ని బిల్డప్ ఏపీ గా జగన్ రెడ్డి మారిస్తే తిరిగి సన్ రైజ్ ఏపీ గా నేడు చంద్రబాబు మార్చుతున్నారన్నారు. ఇప్పటికే రాష్ట్రానికి ఐదు లక్షల కోట్లకు పైగా పెట్టుబడులతో సుమారు 50 కంపెనీలు రాష్ట్రానికి వచ్చాయని, తద్వారా 40వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయన్నారు.

**ఈ దశాబ్దపు అద్భుత ఘట్టం యువగళం...**

రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని యువనేత నారా లోకేష్ రెండేళ్ల క్రితం చేపట్టిన యువగళం పాదయాత్ర ఈ దశాబ్దపు అద్భుత ఘట్టంగా ఆయన అభివర్ణించారు.. తెలుగు నేల దద్దరిల్లేలా 27 జనవరి 2023 న పాదయాత్ర మొదలుపెట్టిన రోజు మా అందరి జీవితాల్లో మర్చిపోని రోజు అని పేర్కొన్నారు. కుప్పం నుంచి మొదలైన ఈ యాత్ర 226 రోజులు 3132 కిలోమీటర్ల మేర సాగిన ఈ యాత్రలో నేను ప్రధాన భాగమైనందుకు సంతోషంగానూ గర్వంగానూ అనుభూతి చెందుతున్నాను. ఏదేమైనా యువగలం పాదయాత్ర రాష్ట్ర చరిత్రలో ఓ అద్భుత ఘట్టం అన్నారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం జిల్లా ఇమినైజేషన్ అధికారి హనుమంతరావు, ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హనుమంతరావు వైద్యాధికారులకు పలు రకాల సూచనలు ఇచ్చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓపి రిజిస్ట్రార్‌ని క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీకా, మందులు, డ్రగ్స్ స్టోర్, పరిశీలించారు, ఆ విధంగానే, చిన్నపిల్లలకు, టీకా మందులు సరైన సమయంలో వేయాలని, వాక్సినేషన్ విషయంలో, అజాగ్రత్త పాటించకుండా ఉండాలని క్షేత్ర సాయి సిబ్బందిలకు తెలియపరిచారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాన్పు శాతం పెంచాలని ఆసుపత్రి ఆవరణంలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, డాక్టర్ సంధ్యారాణి, స్టాఫ్ నర్స్ అనూష, విజయ, హెల్త్ సూపర్వైజర్ అశోక్, వ్యాక్సిన్ మేనేజర్, రవి, హెల్త్ సూపర్వైజర్, ఢిల్లి, వెంకటేష్ పాల్గొన్నారు.

# నేడు తిరుపతి పట్టణం నందు ద్విచక్ర వాహనదారుల హెల్మెట్ ర్యాలీ: ఆర్టీఓ



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** నేడు ఉదయం 10 గం.లకు ద్విచక్ర వాహనదారులతో హెల్మెట్ ర్యాలీ కార్యక్రమాన్ని శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ మెయిన్ గేట్ నుండి అలిపిరి గరుడ సర్కిల్ వరకు తిరుపతి నగరంలోని అన్ని డీలర్ షో రూముల సిబ్బంది సహాయ సహకారాలతో నిర్వహించబడుతుందని, హెల్మెట్ గురించి అవగాహన కల్పించడమే దీని ప్రధాన ఉద్దేశంగా ఈ కార్యక్రమాన్ని 36వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవ సందర్భంగా నిర్వహించనున్నామని, ఈ కార్యక్రమంలో తిరుపతి శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు, చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారని, రహదారి భద్రతపై ఔత్సాహికులు హెల్మెట్ ధరించి ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారిగా నాగమల్లేశ్వర రెడ్డి



**తిరుపతిబ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారిగా నాగమల్లేశ్వర రెడ్డిని నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# ఘనంగా శ్రీ కృష్ణదేవరాయలు జయంతి



**నగరి, మేజర్‌న్యూస్:** నగరి నియోజక వర్గ జాతీయ కాపు సంఘ అధ్యక్షులు ఎంవి బాబు ఆధ్వర్యంలో వారి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాపు సామాజిక వర్గంలో చైతన్యం కలిగించడానికి శ్రీకృష్ణదేవరాయలు జయంతి అచ్చమైన శుభదినం అని ఆయన వర్ణించారు. ఇదివరకు ఎప్పుడు శ్రీకృష్ణదేవరాయలు జయంతి తిరుపతి చిత్తూరు ఇలాంటి పట్టణాల్లోనే జరుపుకుంటారని కానీ ఇప్పుడు ఎంవి బాబు ప్రోత్సహంతో ఈ బృహత్తర కార్యక్రమం నిర్వహించడం కాపు సామాజిక వర్గాన్ని ఒక తాటిపై తేవాలని ఆయన ప్రయత్నానికి తెలుగుదేశం పార్టీ నాయకులు జ్యోతి నాయుడు గుణశేఖర్ మావంతు మద్దతు వుంటుందని ఈ సందర్భంగా తెలియజేసారు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో బలిజ కులస్తులకు ప్రభుత్వం అందించే రాయితీలను అందరికీ అందే విధంగా ప్రయత్నిద్దామని జోహార్ శ్రీకృష్ణదేవరాయలు అని నినాదాలు చేస్తూ శ్రీకృష్ణదేవరాయల 554వ జయంతిని ఘనంగా నిర్వహించారు.

# యువగళం పాదయాత్రతో రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపు

- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్



**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** నాటి వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ.. ప్రజల కష్టాలు వింటూ కన్నీళ్లు తుడుస్తూ యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాద యాత్ర నేటితో రెండేళ్లు పూర్తి చేసుకుందని, యువగళం పాద యాత్రతో రాష్ట్ర రాజకీయాలను కీలక మలుపు తిప్పిన ఘనత నారా లోకేష్‌కి చెందుతుందని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. యువగళం పాదయాత్ర రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నాటి వైకాపా ప్రభుత్వ పాలనలో రాష్ట్రం లో అరాచకాలు పెరిగి, వ్యవస్థలు నాశనమైన సందర్భంలో.. ప్రజల కష్టాలు తెలుసుకోవడానికి, వారికి అండగా నిలవడానికి.. నేనున్నానని భరోసా ఇవ్వడానికి పాదయాత్ర చేపట్టారన్నారు. నాటి వైకాపా ప్రభుత్వం అనేక అడ్డంకులు సృష్టించినా, కేసులు పెట్టినా.. ఉక్కు సంకల్పంతో 226 రోజుల పాటు 3,132 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేపట్టి చరిత్ర సృష్టించారన్నారు. మొత్తం 11 ఉమ్మడి జిల్లాల పరిధిలో 97 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పాదయాత్ర సాగింద న్నారు. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర తోనే ప్రజల్లో చైతన్యం వచ్చిందని, రైతులు, యువత, మహిళలు, వృద్ధులు అన్ని వర్గాల వారు మద్దతుగా నిలిచారన్నారు. 2024 సాధారణ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఘన విజయం సాధించడంలో యువగళం పాదయాత్ర కీలక పాత్ర పోషించిందన్నారు. పాదయాత్ర సందర్భంగా ప్రతి వంద కిలోమీటర్లకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారని.. మొదటి 100 కిలోమీటర్ల పూర్తి చేసుకున్న సందర్భంగా ఇచ్చిన హామీ నిలబెట్టుకుంటూ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో బంగారుపాళ్యంలో డయాలసిస్ సెంటర్ నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రారంభించిన ఘనత నారా లోకేష్ బాబుకే చెందుతుందన్నారు. యువగళం స్ఫూర్తితో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు.

# వైసీపీని ఓడించడంలో కీలక పాత్ర పోషించిన యువగళం పాదయాత్ర

- తండ్రికి తగ్గ తనయుడుగా గుర్తింపు తెచ్చుకున్న నారా లోకేష్ బాబు
- ప్రజాసేవే పరమావిధిగా ముందుకు సాగుతున్న రాష్ట్ర మంత్రి లోకేష్ బాబు
- రాష్ట్ర ఐటీ అండ్ విద్యాశాఖ మంత్రి సేవలను కొనియాడిన
- చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** అభద్రతాభావం, నిరాశ, నిస్పృహలతో కొట్టు మిట్టాడుతున్న టీడీపీ శ్రేణులకు నేనున్నానంటూ.. నారా లోకేష్ రెండేళ్ల క్రితం యువగళం పాదయాత్రతో.. జనంలోకొచ్చి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఓడించడంలో కీలక పాత్ర పోషించి, తన తండ్రి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి తగ్గ తనయుడిగా గుర్తింపు తెచ్చుకున్నారని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు కొనియాడారు. యువగళం పాదయాత్ర రెండేళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో రాష్ట్ర ఐటీ అండ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు శుభాకాంక్షలు తెలియజేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.. ఆయన చిత్తశుద్ధి, అంకిత భావాన్ని, ప్రజాసేవను సోమవారం ప్రకటనలో అభినందించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా ఆయన ఎదుర్కొన్న ఆటుపోటులను గుర్తుచేసుకున్న చిత్తూరు ఎంపి డి ప్రసాదరావు.., పట్టు వదలని విక్రమార్కుడిలా తన పాదయాత్రను కొనసాగించి, తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో జోష్ను నింపి, లక్ష్యాన్ని చేరుకున్నారని తెలిపారు. రాష్ట్రంలోని 11 ఉమ్మడి జిల్లాల్లో 97 అసెంబ్లీ నియోజకవర్గాలు,232 మండలాలు, మున్సిపాలిటీలు, 2,097 గ్రామాల మీదుగా 226 రోజులపాటు 3132 కి.మీ.ల మేర యువగళం పాదయాత్ర సాగిందని వివరించారు. ప్రజల కష్టాలు వింటూ, కన్నీళ్లు తుడుస్తూ సాగిన యువగళం పాదయాత్ర 2023 సెప్టెంబర్‌లో చంద్రబాబు నాయుడు అరెస్ట్ అయ్యే వరకు ఏకబిగిన



కొనసాగిందన్నారు. పండుగలు, సెలవులు లేకుండా ఏకబిగిన పాదయాత్రను కొనసాగిన యువగళం పాదయాత్ర.., గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని ఓడించడంలో యువగళం కీలకపాత్ర పోషించిందని ఆయన తెలియజేశారు.రాష్ట్ర మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి.., అనతికాలంలోనే రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకొచ్చి, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యారని వెల్లడించారు. ఆధునిక యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు .. లోకేష్ బాబు సేవలను కొనియాడారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 261 అర్జీలు

- ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్ ) ద్వారా ప్రజల నుండి అందే ప్రతి అర్జీలకు నాణ్యతగా గడువు లోపు పరిష్కారం చూపాలి
- జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కారం చూపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా కలెక్టర్ అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. జిల్లాలోని డివిజన్, మండల స్థాయి వరకు ఆర్డీవోలు తాసిల్దారులు, ఎంపిడిఓ లు తదితర అధికారుల వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానంతో అర్జీదారుల సమస్యలపై అధికారులతో అక్కడికక్కడే వర్చువల్ విధానంలో మాట్లాడి పరిష్కారం చూపుతున్నారు. ఈ సందర్భంగా పీ జి ఆర్ ఎస్ అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలి అని, పెండింగ్ అర్జీలను నిర్ణీత గడువులోగా అర్థవంతంగా పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ తో పాటు డి ఆర్ ఓ నరసింహులు, డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్ర రెడ్డి, సుధారాణి, రోజ్ మా%శీ%డ్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో అర్జీదారులకు రసీదులు అందించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు : రెవెన్యూ -158, సర్వే అండ్ ల్యాండ్స్ - 6,



మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ -14, ఎండోమెంట్ - 4, రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ - 2, పోలీస్ -12, గిరిజన సంక్షేమ శాఖ - 1, ఐసిడిఎస్ -6, స్కూల్ ఎడ్యుకేషన్ -8, ఎస్సీ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ -2, పంచాయతీరాజ్ - 17, మెడికల్ ఎడ్యుకేషన్ - 1, సివిల్ సప్లై - 6, ఫిషరీస్ -2, ఏపీఎస్పీడీసీఎల్ -2, రూరల్ డెవలప్మెంట్ - 1, పశుసంవర్ధక శాఖ - 2, సర్ఫ్- 3, ఆర్డబ్ల్యూఎస్ -5, మార్కెటింగ్- 1, హౌసింగ్ -1, ఎక్సైజ్- 3, నేషనల్ హైవే - 1, టీటీడీ -1, ఎంప్లాయిమెంట్ -1 డ్రగ్ ఇన్స్పెక్షన్ -1 వెరసి మొత్తం 261 వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరు వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వద్దు

- జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు



**చిత్తూరుక్రైమ్, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో వచ్చే ఫిర్యాదుల విషయంలో అలసత్వం వద్దని, బాధితుల సమస్యలను పరిష్కరించడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు పోలీసు సిబ్బందిని ఆదేశించారు. సోమవారం నగరంలోని స్థానిక ఏ ఆర్ పోలీస్ భవనం నందు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన 7 ఫిర్యాదులను జిల్లా ఎస్.పి స్వయంగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు.

# అర్జీదారునికి 2 లక్షల చెక్కును అందించిన జిల్లా కలెక్టర్

- ఆపన్న హస్తం అందించి మరోసారి మానవత్వం చాటుకున్న సీఎం చంద్రబాబు నాయుడు



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** గంగవరం మండలం ఉయ్యాల మిట్ట గ్రామం రత్నప్ప తమ కుమారుడు బాలాజీ పుట్టుకతో విభిన్న ప్రతిభావంతుడని వారి ఆర్థిక పరిస్థితి బాగాలేదని తాము నిరుపేదలమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారావారిపల్లి పర్యటన సందర్భంగా కలవగా సీఎం మా పరిస్థితిని, స్థితి గతులు చూసి చలించి పోయి ఆర్థికసాయం అందించాల్సిందిగా జిల్లా కలెక్టర్‌ను ఆదేశించగా సోమవారం అర్జీదారుడు కలెక్టర్ కార్యాల యానికి రాగా వెను వెంటనే రూ.2 లక్షల ఆర్థిక సాయం సీఎం రిలీఫ్ ఫండ్ నుండి బాలాజీ తండ్రి రత్నప్పకు జిల్లా కలెక్టర్ చెక్కును అందచేశారు.

# సైకిల్ ఎక్కనున్న పునబాక పెద్దాయన

- నెలవల సమక్షంలో టీడీపీలో చేరునున్న లింగం నాయుడు
- పంచాయతీ అభివృద్ధి కోసమే టీడీపీలో చేరుతున్నా
- గత వైసీపీ ప్రభుత్వంలో పంచాయతీ అభివృద్ధి కరువైంది
- అయనతో పాటు పలువురు టీడీపీ గూటికి





**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని పునబాక గ్రామానికి చెందిన నర్రావుల లింగం నాయుడు గత కొన్ని సంవత్సరాల నుండి రాజకీయంలో ఉంటున్నారు.రాజకీయ రంగంలో తనదైన ముద్ర వేసుకొని మండల స్థాయిలో అందరి దగ్గర మన్నలు పొందుకున్నారు. పునబాక పంచాయతీలో ఓ కీలకమైన నేతగా ఉంటున్న ఈ పునబాక పెద్దాయన మరి కొద్ది రోజుల్లో వైసీపీ పార్టీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకోనున్నారు.పునబాక పంచాయతీలో వైసీపీ పార్టీలో కీలక మైన నేతగా ఉంటున్న నర్రావుల లింగం నాయుడు ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వంలో పంచాయతీలు అభివృద్ధి బాగ జరుగుతుందని తెలుసుకొని వైసీపీ పార్టీ ని వీడి టీడీపీలోకి వెళ్తున్నాని అయన తేల్చి చెప్పేశారు. గత వైసిపి ప్రభుత్వంలో పునబాక పంచాయతీల్లో రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయక పునబాక పంచాయతీలో అభివృద్ధి జరగలేదని, నేడు కూటమి ప్రభుత్వంలో పంచాయతీకి నిధులు రావడంతో పంచాయతీలో మిగిలిన అభివృద్ధి పనులను కూడా కూటమి ప్రభుత్వంలో చేసే దానికి వారు సిద్ధంగా ఉన్నామన్నారు.మరి కొద్ది రోజుల్లోనే సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం సమక్షంలో వైసీపీని వీడి టీడీపీ చేరనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**టీడీపీ గూటికి అమాస మణి:** మండలంలోని పునబాక పంచాయతీ పరిధిలోని పునవాక రైస్ మిల్ గ్రామానికి చెందిన అమాస మణి వైసీపీ ని వీడి టీడీపీ పార్టీలో చేరనున్నారు.గత పది సంవత్సరాల నుండి వైసీపీ పార్టీ లో ఉంటూ మరి కొద్ది రోజుల్లో టీడీపీ లో చేరనున్నారు.

# తిరుపతి నగర పాలక సంస్థ లోతట్టు ప్రాంతాల అభివృద్ధికి చర్యలు చేపట్టండి

- కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని లోతట్టు ప్రాంతాలైన కొరమేనుగుంట, గొల్లవానిగుంటలలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులు చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలని అధికారులను కమిషనర్ ఎన్.మౌర్య ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని గొల్లవానిగుంట, కోరమేనుగుంట తదితర ప్రాంతాల్లో సోమవారం ఉదయం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పారిశుద్ధ్య పనులతో పాటు దుకాణాల వద్ద చెత్త బుట్టల ఏర్పాటు, ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని, మురుగునీటి కాలువలు తదితరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాలైన కొరమేనుగుంట, గొల్లవానిగుంట ప్రాంతాల అభివృద్ధికి అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నీరు నిలవకుండా కాలువల ఏర్పాటు, పారిశుద్ధ్య పనుల చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని తనిఖీ చేశారు. నగరంలో ప్లాస్టిక్ వినియోగం లేకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ.రమణ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి బాలాజి, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, తదితరులు ఉన్నారు.





## మరోసారి వాయిదా పడ్డ వేలంపాట



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని చిల్ల కూరు గ్రామ సచివాలయం నందు కోర్టు ఉత్తర్వుల ప్రకారం మత్స్య సంపదని పట్టుకొని అమ్ముటకు వేలం పాటను ఈవోపీఆర్డి విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. 10 గంటలకు ప్రారంభమైన ఈ వేలం పాటలో గ్రామపంచాయతీ నుండి డిపాజిట్ దారులు ఎవరూ రాకపోవడంతో అర్ధగంటకు ఒక సారి మైక్ లో తెలియజేసిన డిపాజిట్ కట్టి వేలంపాట పాడుకొనుటకు ఎవరు ముందుకు రాకపోవడంతో వేలంపాటను మరోసారి వాయిదా వేసినట్లు వారు తెలిపారు. తిరిగి వేలంపాట ఎప్పుడు అనేది మరి ముందస్తుగా తెలియజేస్తామని పంచాయతీ కార్యదర్శి సూర్యకిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్స్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్....



**పాకాల, మేజర్‌న్యూస్:** మండలంలోని దామలచెరువు పి.హెచ్.సి పరిధిలోని మద్దినాయనిపల్లి సచివాలయం వద్ద సిమ్స్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు స్థానిక సర్పంచ్ గిరిధర్ రెడ్డి సమక్షంలో నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోంది.పింక్ బస్సులో మహిళలు,పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు,మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్,గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు.మహిళలు,పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు.ఈ కార్యక్రమంలో దామలచెరువు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవిరామ్,స్విమ్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరిత,సర్పంచ్ కె.గిరిధర్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి చంద్రమౌళి,ఎంల్ హెచ్ పి జి.మీనా,ఏఎన్ఎం లావణ్య,స్థానిక వైద్య సిబ్బంది,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## సేంద్రియ ఎరువులతో పండించిన కూరగాయల విక్రయం



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** సేంద్రియ ఎరువులతో పండించిన కూరగాయలను సోమవారం మున్సిపల్ ఆఫీస్ ఆవరణంలో పిఆర్‌పి భువనేశ్వరి స్టాల్‌ను ఏర్పాటు చేసి కూరగాయలు వికరించారు ఆమె మాట్లా డుతూ రసాయనక ఎరువులకు బదులుగా ఘన జీవామృతం ద్రవ జీవామృతంతో కూరగాయపంటలు పండించి వాటిని ఆహారంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఐ సి ఆర్ పి జె భాస్కర్ రెడ్డి, కే శిరీష ,అశ్విని తదితరులుపాల్గొన్నారు.

## రమణయ్యగారిపల్లిలో ఉచిత పశువైద్య శిబిరం

**పాకాల, మేజర్‌న్యూస్:** మండలంలోని రమణయ్యగారిపల్లి పంచాయతీ రవణఖ్ నగర్ లో పశు సంవర్ధక శాఖ ప్రభుత్వం ఉచిత పశు ఆరోగ్య శిబిరం సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి నేత షాజహాన్ బాషా విచ్చేశారు. గ్రామంలో ఉన్నటువంటి పశువులకు పిడుదుల మందు పిచికారి చేసి,మేకలకు,దూడలకు,పశువులకు నట్టల నివారణ మందు తాగించడం జరిగింది.గర్భకోశ వ్యాధులకు చికిత్స చేశారు.టిడిపి నేత షాజహాన్ భాష చేతుల మీదుగా స్థానిక నాయకుల సమక్షంలో పశువులకు సంబంధించిన ప్రభుత్వం తరఫున ఉచిత మందులు పంపిణీ చేశారు.పశువులకు స్ప్రే మందు చేశారు.ఉచిత పశు వైద్య శిబిరాల పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ వై.బి పవన్ కుమార్, వి.ఎ.ఎస్ హేమంత్ కుమార్, వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు.



## మత్స్య శాఖ అధికారికి ప్రశంసా పత్రం...



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా మత్స్య శాఖ అధికారి నాగరాజు సేవలను ప్రభుత్వం గుర్తించి తిరుపతిలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయనకు ప్రశంసా పత్రాన్ని కలెక్టర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాగరాజుని పలువురు అభినందించారు.

## ఇనాం భూములపై సమగ్రమైన విచారణ జరపాలి

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** ఇనాం భూముల పై సమగ్రమైన విచారణ జరిపి లబ్దిదారులకు న్యాయం చేయాలనీ బీసీ ఫ్రంట్ జిల్లా అధ్యక్ష మరియు ఉపాధ్యక్షులు పెద్దపంజాణి తాహసిల్దార్ కు సోమవారం వినతిపత్రం అందజేశారు. మండల బీసీ ఫ్రంట్ ఆధ్వర్యంలో పెద్దపంజాణి మాజీ మాజీ వీఆర్వో వెంకటరమణ రావు ఇనాం భూముల కబ్జా పై రాష్ట్రఉపా అధ్యక్షులు గాడదేశీ వెంకటరమణ, జిల్లా అధ్యక్షులు పూలె గోవిందు స్వామి, నక్క రామచంద్రయ్య,మండల బీసీ అధ్యక్షులు ఊరెడ్డి గారి శ్రీనివాసులు,ఉపాధ్యక్షులు ముదరంపల్లి రెడ్డెప్ప, ప్రధాన కార్యదర్శి బాలసుబ్రమణ్యం,తదితరులు పాల్గొని ఇనాం భూములపై తాసిల్దార్ కు అర్జీ ఇచ్చి సమగ్రమైన విచారణ జరిపి లబ్దిదారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ వారికిగారికి మాజీ విఆర్ఓ వెంకటరమణ రావు ప్రభుత్వ పారంబోకు సర్వే నెంబర్ 28/2 లోని 12 ఎకరాల 25 సెంట్లు భూమిలో బోరు వేసి అక్రమంగా విద్యుత్ సర్వీసు వాడుతున్నారాని, సదరు సర్వీసును రద్దు చేయాలని కూడా ఈ సందర్భంగా విద్యుత్ ఏఈ కి వినతిపత్రం అందజేశారు.



# తిరుమలలో మొక్కులు చెల్లించుకున్న టీడీపీ నాయకులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** 226 రోజులు సాగిన లోకేష్ యువగళం పాదయాత్రకు నేటికి సరిగ్గా రెండేళ్లు. శ్రీవారి ఆశీస్సులు పొంది%ౌ% కుప్పం నుంచి 2023 జనవరి 27 వ తేదీ యువగళం పాదయాత్రను లోకేష్ ప్రారంభించారు. 226 రోజులపాటు సాగిన పాదయాత్ర అదే ఏడాది డిసెంబర్ మాసంలో పూర్తి చేసుకుంది. పాదయాత్రకు రెండేళు అయినా సందర్భంగా ఏపీ శాప్ చైర్మన్ రవినాయుడు, టీడీపీ సీనియర్ నాయకుడు శ్రీధర్ వర్మ, తిరుపతి టౌన్ ప్రెసిడెంట్ మహేష్ యాదవ్ ఇతర టీడీపీ నాయకులు తిరుమలలో టెంకాయలు కొట్టి స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమం అనంతరం రవి నాయుడు మీడియాతో మాట్లాడుతూ%ౌ%..శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీర్వాదం తీసుకొని కుప్పం నుంచి పాదయాత్ర ప్రారంభించారని తెలిపారు. 2023 జనవరి 27 వ తేది 11 గంటలకు కుప్పంలో ప్రారంభం అయిందన్నారు. అనేక ఆటుపోట్లు, ఇబ్బందులు ఎదుర్కొని పెను సంచలనంగా లోకేష్ పాదయాత్ర సాగిందని తెలిపారు. యువగళంలో పాల్గొన్న వారిపై కేసులు పెట్టి అప్పటి ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేసిందని గుర్తు చేశారు. శ్రీవారి ఆశీర్వాదం తోనే పాదయాత్ర దిగ్విజయంగా సాగిందన్నారు. లోకేష్ పాదయాత్ర వల్ల ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తెలిపారు. 226 రోజులకు ప్రతీకగా 226 టెంకాయలను స్వామి వారికి సమర్పించామని తెలియజేశారు.



# బాలకృష్ణకు పద్మభూషణ్ రావడంతో అభిమానుల సంబరాలు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** నందమూరి బాలయ్యకు ఎంతో ప్రతిష్టాత్మకమైన పద్మభూషణ్ అవార్డును కేంద్ర ప్రభుత్వం ఇవ్వడంతో పుంగనూరు నియోజకవర్గ నందమూరి బాలయ్య అభిమాన సంఘ అధ్యక్షుడు అప్పిరెడ్డి యాదవ్, మండల నందమూరి బాలయ్య అభిమాన సంఘ అధ్యక్షుడు మోపురి మోహన్ ఆధ్వర్యంలో పట్టణం లోని గోకుల్ సర్కిల్ నందు భారీ కేకును కట్ చేసి టపాకాయలు పేల్చి జై బాలయ్య జై జై బాలయ్య అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నందమూరి అభిమాన సంఘ నాయకుడు అప్పి రెడ్డి యాదవ్ మాట్లాడుతూ ఆంధ్రుల ఆరాధ్య దైవం స్వర్గీయ నందమూరి తారక రామారావు ముద్దుబిడ్డ మా అభిమాన నందమూరి బాలయ్య బాబు కి కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన పద్మభూషణ్ అవార్డు ఇవ్వడం కేంద్ర ప్రభుత్వానికి మరియు ప్రధాని నరేంద్ర మోడీ కి మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి కృతజ్ఞతలు తెలియజేస్తూ పద్మభూషణ్ అవార్డు గ్రహీత మా అందాల నటుడు నందమూరి బాలయ్య బాబు కి శుభాకాంక్షలు తెలియజేస్తూ సినీచరిత్రలో 109 సినిమాలలో ఎన్నో విభిన్నమైన పాత్రలు పోషించి ప్రజలను మెప్పించి తనదైన శైలిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని 60 సంవత్సరాలు వయసు దాటిన యువ హీరో లతో పోటీపడుతూ వరుస అద్భుత విజయాలతో ముందుకు దూసుకెళుతున్న ఆయన రాజకీయంగా హిందూపురం లో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది హ్యాట్రిక్ సాధించి హిందూపురం నియోజిక ప్రజలకు విశేష సేవలు అందించినందుకు సమాజానికి ఎంతో సేవలు చేసినందుకు కేంద్ర ప్రభుత్వం గుర్తించి ఎంతో ప్రతిష్టాత్మకమైన పద్మ భూషణ్ అవార్డు ఇవ్వడం తోఆనందంతో సంబరాలు జరుపుకుంటున్నాం అన్నారు ఈసందర్భంగా పుంగునూరు మండల నందమూరి బాలయ్య అభిమాన



సంఘ నాయకుడు మోపురి మోహన్ మాట్లాడుతూ మా యువరత్న నందమూరి బాలయ్య బాబు ఈ సమాజానికి ఎన్నో సేవలు అందించారని బసవతారకం హాస్పిటల్ ఏర్పాటుచేసి పేద ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించి ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచారన సినిమా రంగంలో వరుస విజయాలతో చరిత్ర సృష్టిస్తున్నారన్నారు ఆయన చేసిన సేవలు గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డు ప్రధాన చేయడం. ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ మా బాలయ్య కి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం రాజు , టిడిపి మండల నాయకుడు సమీపతి యాదవ్ , మండల క్లస్టర్ ఇంచార్జ్ గంగాధర్, మాజీ ఎంపీటీసీ లు నరసింహులు యాదవ్, గంగులప్ప, టిడిపి సీనియర్ నాయకుడు అంజిరెడ్డి, తెలుగు యువత నాయకులు, నందమూరి అభిమానులు ఆనంద్, శ్రీనివాసులు, ఎం సుందర్, గంగాధర్, ఆర్సి వెంకటరమణ, చక్రి, పులి వెంకటరమణ, రెడ్డప్ప, మనోజ్, మంగళం కాలనీ నాగరాజా, సంజీవరాయ, రమేష్, దండుపాళ్యం మనీ, గంగరాజా, వెంకటరమణ మరియు అభిమానులు పాల్గొన్నారు.

## ఐఆర్ఎం కళాశాలలో అలెన్ కెరీర్ ఇన్స్ ట్యూట్ వారి అవగాహన సదస్సు



**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఐఆర్ఎం కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థినీ విద్యార్థులకు రానున్న ఆల్ ఇండియా ఎస్ ఇఇ (మెయిన్స్ అడ్వాన్స్) నీట్ ప్రవేశ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించడానికి కావలసిన పలు అంశాలపై అలెన్ కెరీర్ ఇన్స్ ట్యూట్ తిరుపతి సెంటర్ హెడ్ డా, ఫణి ఆధ్వర్యంలోఅవగాహన సదస్సును నిర్వహించారు. విద్యార్థులు పాటించాల్సిన పలు అంశాలపై సలహాలు సూచనలు ఇచ్చారు. రానున్న రోజులలో ఎస్ వి గ్రూప్ వారి న్యూ వెంచర్ ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ క్యాంపస్ నందు ఐదవ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థుల యొక్క అకాడమిక్ ప్రతిబిను గుర్తించడానికి సిపిఏటి (కంపో టెంట్ అకాడమిక్ అనలైసిస్ టెస్ట్) టెస్టులు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్‌ను అందజేస్తామని తెలియజేశారు. ఈ సదా అవకాశాన్ని కుప్పం, కుప్పం పరిసర ప్రాంతాల విద్యార్థులు, వారి తల్లితండ్రులు వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ పరీక్షకు కావలసిన వివరాలను ఐడిపిఎస్ ఆఫీసు నందు సంప్రదించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ బి.యం. దయానిధి, ఐడిపిఎస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ్ రాజ్, కాలేజ్ ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి, ఉపాధ్యాయుల బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఐ ఇమ్రాన్‌కు ప్రశంసా పత్రం



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** భాకరాపేట పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇమ్రాన్ కు ఆయన సేవలు గుర్తించి తిరుపతిలో జరిగిన గణతంత్ర దినోత్సవం వేడుకలలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఆయన్ని అభినందించారు.

## జిల్లా పర్యాటక శాఖ అధికారికి ప్రశంసా పత్రం




**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా పర్యాటక శాఖ అధికారి జనార్ధన్ రెడ్డికి ఆయన సేవలు గుర్తించి ప్రభుత్వం తిరుపతిలో ఆదివారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రశంస్యా పత్రాన్ని కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు.

## కల్లుగీత కార్మికులకు మద్యం షాపులు మంజూరు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు బ్రాందీ షాపు జిల్లాలో మంజూరైనట్లు ఎక్సైజ్ సిఐ శిరీష రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్, నగిరి మున్సిపాలిటీ, పలమనేరు మున్సిపాలిటీ, పుంగునూరు మున్సిపాలిటీ, చిత్తూరు రూరల్ మండలం, గుడిపల్లి మండలంలో, పాలసముద్రం మండలం, పెద్దపంజాణి మండలం, వీకోట మండలం, వెదురు కుప్ప మండలాల్లో మద్యం దుకాణాలు మంజూరైందని, వివరాలకు కార్యాలయం సంప్రదించాలని ఆమె తెలిపారు.

## ప్రత్యేక అలంకరణలో శ్రీ కొండమల్లేశ్వర స్వామి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని మాంబేడు పంచాయితీ డిఆర్ అండ్ కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లీ శ్వర స్వామికి అభిషేక పూజలు చేశారు. సోమవారం శ్రీ కొండమల్లీ శ్వర స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారికి అభిషేక పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న పంచముఖ ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్యనిర్వహులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు.

## తాగునీటి ట్యాంక్‌ను ప్రారంభించిన సర్పంచ్



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మేజర్ పంచాయతీ పద్మ సరస్సు గొల్ల ఇల్లు వద్ద జిల్లా పరిషత్ నిధులతో మూడు లక్షలతో నిర్మించిన తాగునీటి ట్యాంకును స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ సోమవారం ప్రారంభించారు. తాగునీటి ట్యాంక్ గతంలో నీటికి ఇబ్బంది ఉన్నదని గ్రామస్తులు చెప్పడంతో జడ్పీ నిధులతో ట్యాంక్ నిర్మాణం పూర్తి చేసి పైప్ లైన్ ద్వారా త్రాగునీటి సరఫరా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు పంచాయతీ కార్యదర్శి నాగరత్నమ్మ, ఎంపీటీసీ కమలమ్మ, వార్డు సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వినియోగించుకోరా!



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని ఎంఎం విలాసం పంచాయతీలో గత ప్రభుత్వంలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అయితే ఈ పంచాయతీలో మాత్రం బీగాలతో దర్శనమిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీకి ఆదాయ వనరులు తీసుకురావడానికి చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వచ్చే ఆదాయాన్ని పంచాయతీకి అభివృద్ధి చేసుకోవచ్చు అయితే ఈ పంచాయతీలో మాత్రం భిన్నంగా ఉంది. దీనికి సంబంధించిన గ్రామపంచాయతీ ఉద్యోగులు పర్యవేక్షణ అధికారుల నిర్లక్ష్య కారణంగా నిరుపయోగంగా ఉంది. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని వినియోగించుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## రాస్ చైల్డ్ ఫండ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** మండలంలోని గుతివారిపల్లి ఉన్నత పాఠశాలలో రాస్ చైల్డ్ ఫండ్ మరియు ఆస్టర్ నారాయణద్రీ హాస్పిటల్ ఆధ్వర్యంలో పిల్లలకు మరియు పెద్దలకు ఆరోగ్య శిబిరం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ లతీష్ కుమార్ రెడ్డి, జనరల్ ఫిజిషియన్ డాక్టర్ సాయి తేజ, ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు మంచి పోషకాహారంతో పాటు ఆటలు, పరిశుభ్రత, విశ్రాంతి ఉండాలని తల్లిదండ్రులకు, అంగన్వాడి కార్యకర్తలకు తెలిపారు. పిల్లకు శారీరక ఆరోగ్యం ఉన్నప్పుడే మానసికంగా ఉల్లాసంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 180 మంది పిల్లలు, పెద్దలు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## డైమాండ్ జూబిలీ జంబూరీకి శ్రీకాళహస్తి స్కౌట్ విద్యార్థులు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తమిళనాడు రాష్ట్రం తిరుచునాపల్లి జిల్లా మనప్పరై గ్రామం ఇండస్ట్రీషల్ గ్రౌండ్స్ లో ఈ నెల 28 నుండి ఫిబ్రవరి 3వ తేదీ వరకు జరగనున్న డైమాండ్ జూబిలీ జంబూరీ(జాతీయ స్కౌట్స్ అండ్ గైడ్స్ సమ్మేళనం) జరగనున్నాయి. శ్రీకాళహస్తి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన పి. శరణ్ ప్రసాద్, జి వెంకట మహేష్, సి రూపేష్, ఇ తేజ, పి శరవణ కుమార్ అనే 5 మంది స్కౌట్స్ విద్యార్థులు ఎంపిక అయ్యారు. జిల్లా విద్యాశాఖధికారి కె.వి.ఎన్. కుమార్ ఆదేశాలు మేరకు వారు శిబిరానికి తరలివెళ్లారు. 7 రోజులు పాటు నిర్వహించే, ఈ శిబిరంలో క్యాంపు క్రాఫ్ట్, మంకీ క్రాల్, పయనరింగ్, టెంట్ పిచ్చింగ్, నాటింగ్, క్యాంపు గ్రేడజేట్స్, కుక్కింగ్, వాటర్ వాకింగ్, రోప్ వాకింగ్, క్లైంబింగ్ వంటి క్లిష్ట తరమైన విన్యాసాలు, నైపుణ్య సాధనలపై తగు శిక్షణ ఇస్తారు. తిరుపతి జిల్లా ఏర్పడిన తరువత మొదటగా శ్రీకాళహస్తి స్కౌట్ విద్యార్థులకు అవకాశం కల్పించారు. ఈ జాతీయ శిబిరానికి సర్వీస్ రోవరుగా శ్రీకాళహస్తి నుండి మణికంఠ వ్యవహరిస్తారు. శిబిరానికి వెళ్లిన స్కౌట్ విద్యార్థులకు జిల్లా కమీషనర్ స్కౌట్స్ (వయోజన వనరులు) ఎం ఎం రెడ్డి, జిల్లా కార్యాలయ కమిషనర్ టి. రమేష్ బాబు, యూత్ చైర్మన్ అజారుద్దీన్, గైడ్ కెప్టెన్ పద్మావతి, మహేంద్ర ప్రత్యేక శిక్షణ ఇచ్చారు.



## బైరెడ్డి పల్లె ఏఈగా ప్రసాద్ యాదవ్

**పలమనేరు, మేజర్ న్యూస్:** పలమనేరు సబ్ డివిజన్ పరిధిలోని పుంగనూరు డి ఈ కార్యాలయంలో పనిచేస్తున్న ప్రసాద్ యాదవ్ ను ప్రమోషన్ పై బైరెడ్డి పల్లె కరెంటు ఏఈ గా ప్రసాద్ యాదవ్ సోమవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. అక్కడ పనిచేస్తున్న కరెంట్ ఆఫీస్ అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రియుడుతో కలిసి భర్తను హతమార్చిన భార్య

- భర్త హత్య కేసును చేధించిన పోలీసులు
- 48 గంటల్లో కేసును ఛేదించి శభాష్ అనిపించుకున్న పిచ్చాటూరు పోలీసులు
- పిచ్చాటూరులో పోలీసులు ప్రెస్‌మీట్



పుత్తూరు (పిచ్చాటూరు), మేజర్ న్యూస్: ప్రియుడుతో కలిసి భర్తను హతమార్చిన భార్య సంఘటన పిచ్చాటూరు మండలంలోని గజసింగరాజ పురంలో శుక్రవారం చోటు చేసుకుంది. రంగంలోకి దిగిన పిచ్చా టూరు ఎస్సై వెంకటేష్ నేతృత్వంలోని పోలీసుల బృందం కేసును 48 గంటల్లో ఛేదించి నిందితులను జైలుకు పంపి శభాష్ అనిపించుకున్నారు. సోమవారం పిచ్చాటూరు పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి సిఐ రవీంద్ర వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా సిఐ రవీంద్ర మాట్లాడుతూ సుగంధి అనే మహిళ తన ప్రియుడు అరుల్ రాజ్ తో కలిసి భర్త అంటోనీ నీ ఉరితాడు తో బిగించి ఈ నెల 25వ తేదీ హత్య చేయడం జరిగిందన్నారు. అరుల్ రాజ్ -సుగంధి లకు గత 12 సంవత్సరాల నుండి పరిచయంతో పాటు వివాహం తరువాత అక్రమ సంబంధం ఉందని వీరి బంధానికి భర్త అడ్డు వస్తున్నాడని భర్త అడ్డు తొలగించుకోవాలని ముందుగానే హత్య చేయడానికి ప్రణాళిక రచించుకొని 25వ తేదీ అరుల్ రాజ్ ఆంటోనీని మద్యం సేవించడానికి రాత్రి 9 గంటలకు చరవాణి ద్వారా జి ఎస్ పురం సమీపంలో జనసంచారం లేని ప్రదేశంలో పీకల వరకు మద్యం తాగించిన అరుణ్ రాజ్... ద్విచక్ర వాహనంలో ఆంటోనీని ఎక్కించుకొని జిఎస్ పురం లోని ఆంటోనీ ఇంట్లో అతని భార్య సుగంధి వద్దకు తీసుకుని వెళ్లి ముందుగానే తెచ్చుకున్న తాడు అతని మెడకు చుట్టి ఊపిరి పోయేంతవరకు బిగించి చంపినట్లు ముద్దాయిలు అంగీకరించారని...హత్య తర్వాత వీరు పరార్ అవుతుండగా ఆదివారం నారాయణవనం మండలం కైలాసకోన సమీపంలో అరెస్ట్ చేసి ఈరోజు ముద్దాయిలను రిమాండ్కు తరలిస్తున్నామని తెలిపారు. ఏది ఏమైనా తండ్రి చనిపోయి తల్లి కటకటాల పాలై అనాథలైన పిల్లలు అమాయకంగా తమకు ఏం జరుగుతుందో తమ తమ పరిస్థితి ఏంటో అర్థం కాని బిత్తర అమాయకపు చూపులు చూస్తున్న ఆ ముగ్గురు పిల్లల పరిస్థితి దయనీయంగా మారిన వైనం. కేసు ను త్వరితగతిన చేదించిన ఎస్సై వెంకటేష్ ఆయన సిబ్బంది నీ సీఐ రవీంద్ర అభినందించారు.

# నిందితులకు శిక్షలు తక్కువ పడేలా కేసులు పెట్టడం సరికాదు

- ఎస్పీకి దళిత సంఘాల నేతల వినతి
- కేసును పరిశీలించి బాధితుడికి న్యాయం చేస్తామన్న ఎస్పీ

**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** తిరుమలలో చిరు వ్యాపారం చేసుకుని జీవిస్తున్న బి బాబు పై కొందరు హత్యాయత్నం చేస్తే వారిపై సరైన కేసులు నమోదు చేయకుండా నిందితులు తప్పించుకోవడానికి అన్నట్లుగా కేసులు నమోదు చేయడం సరికాదని, బాధితుడికి న్యాయం చేయాలంటూ తిరుపతి జిల్లా ఎస్పీకి ఎస్సీ, ఎస్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు గౌడ పేరు చిట్టిబాబు, వివిధ దళిత సంఘాల నేతలు కోరారు. సోమవారం స్పందన కార్యక్రమంలో బి బాబు భార్య యశోద తో కలిసి వారు ఎస్పీని కలిసి వాస్తవాలను తెలియజేశారు. ఈ సందర్భంగా గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ తిరుమలలో టీటీడీ పద్మావతి గెస్ట్ హౌస్‌లో అసిస్టెంట్ షరాబుగా పనిచేస్తున్న కోనిశెట్టి రాము అతని సోదరుడు తిరుమల వైఎస్ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షుడు కోనిశెట్టి ప్రవీణ్ అలియాస్ ప్రవీణ్ రాయల్ కలసి



బి బాబు మధ్యవర్తిత్వంలో అతని స్నేహితుడు డి సత్యనారాయణ వద్ద 30 లక్షల రూపాయలు తిరుమల లోని సారంగి హోటల్ నిర్వహణకు అప్పుగా తీసుకున్నారని వివరించారు. ఆ డబ్బులు అడిగినందుకు బి బాబును కక్ష కట్టి అంతం చేస్తామని హెచ్చరించారన్నారు. అందులో భాగంగానే ఈనెల 24వ తేదీన కరకంబాడి రోడ్డులోని గోవింద నగర్ ఆర్చి వద్ద ముగ్గురు వ్యక్తులు ఇనుప రాడ్లతో దాడి చేశారన్నారు. ఏకంగా బి బాబును చంపడానికి ప్రయత్నిస్తే వారిపై శిక్ష తక్కువ పడేలా అలిపిరి పోలీసులు కేసులు నమోదు చేశారని ఆయన ఎస్పీకి వివరించారు. లీడ్ క్యాప్ భూముల పరిరక్షణ కమిటీ చైర్మన్ పి సుబ్బయ్య మాట్లాడుతూ దళితుడైన బి బాబు పై ఒక పథకం ప్రకారం హత్యాయత్నం జరిగిందన్నారు. అతనిపై ఇనుప రాడ్లతో దాడి చేస్తే వారిపై హత్యాయత్నం కింద కేసులు నమోదు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అలా కాకుండా బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేయడం వెనుక పోలీసుల తీరుపై అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు. మాదిగ మహాజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కరాటపు సుధాకర్ బాబు మాట్లాడుతూ దళితులపై దాడులు తీవ్రంగా జరుగుతున్న వారికి న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కళ్ళ ముందు కనిపిస్తున్న వాస్తవాలను పక్కకు పెట్టి దోషులకు అనుకూలమైన కేసులను పెట్టడం చట్ట విరుద్ధమన్నారు. ఈ విషయంలో అలిపిరి పోలీసులు సరిగా స్పందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుదీపట్ల రాజు, మాదిగ సంక్షేమ సంఘం రామచంద్రపురం నాయకుడు రవి తదితరులు పాల్గొన్నారు.

# రైతులను విస్మరిస్తే మోడీకి గుణపాఠం తప్పదు

- కనీస మద్దతు ధర చట్టం తీసుకురావాలి
- నూతన మార్కెటింగ్ చట్టాలు రద్దు చేయాలి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** సభ్యత్వం నమోదు కార్యక్రమం లో రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ కాటమయ్య రైతాంగ వ్యతిరేక విధానాలను కొనసాగిస్తే కేంద్ర ప్రభుత్వానికి రైతులు తగు గుణపాఠం చెప్పక తప్పదని ఏపీ రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ. కాటమయ్య హెచ్చరించారు. గత 13 నెలల రైతాంగం ఢిల్లీ కేంద్రంగా నిర్వహించిన మహోద్యమం కేవలం క్షమాపణలకే పరిమితం కాదని ఈసారి కేంద్ర ప్రభుత్వం ను శాశ్వతంగా ఇంటికి సాగ నంపుతామని పేర్కొన్నారు. రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా పలమనేరు డివిజన్ గంగవరం మండలం జె ఆర్ కొత్త పల్లె లో సోమవారం ఆ గ్రామ నూతన కమిటి సభ్యులనుద్దేశించి ఆయన ప్రసంగించారు.. ఈ సందర్భంగా కాటమయ్య మాట్లాడుతూ.... గతంలో కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన 3 వ్యవసాయ నల్ల చట్టాలు తిరిగి దొడ్డి దారిన ప్రవేశ పెట్టేందుకే నూతన మార్కెటింగ్, డిజిటల్, సహకార చట్టాల ముసాయిదా పేరున మోడీ ప్రభుత్వం తీసుకొస్తుందని ధ్వజమెత్తారు. దేశ రైతాంగం ఎటువంటి పరిస్థితులలోనైనా కార్పోరేట్ శక్తులకు లబ్ది చేకూర్చుతూ, రైతులను దివాళా తీయాలనే విధానాలను రైతు సంఘం తిప్పి కొడుతుందని పేర్కొన్నారు. రైతు సంఘం సభ్యులను విరివిగా చేర్చించి సంఘాన్ని



బలోపేతం చేస్తే ఎలాంటి ప్రభుత్వాన్నైనా సాగనంప వచ్చున్నారు. ఎ.పి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డా.టి. జనార్దన్ మాట్లాడుతూ.... రైతాంగ ఉద్యమ ఫలితంగానే నేడు ప్రధాని మోడీ ఆంధ్రప్రదేశ్,బీహార్ రాష్ట్ర నేతల మద్దతుతో అధికారం లో కొనసాగుతున్నారని తెలిపారు. ఏనుగుల బెడద నుండి రైతాంగ పంటలు, ప్రాణాలు కాపాడేందుకు తగు చర్యలకై పోరాడాలన్నారు. జిల్లా వ్యాపితంగా రైతాంగ సమస్యలపై ఉద్యమ కార్యాచరణ కై మార్చి నెలలో జిల్లా మహాసభ నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ సమావేశం లో కార్మిక నేత బి.మంజునాథ్, రైతుసంఘం నియోజకవర్గం నేత, శంకరప్ప,కదిరప్ప రవి,రఘు,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన గ్రామ కమిటీ అధ్యక్షులుగా దేవేంద్ర, కార్యదర్శిగా రవి. ఉపాధ్యక్షులుగా చంద్రకుమార్, సహాయ కార్యదర్శిగా గణేష్,కోశాధికారిగా ఆర్ యం. రవి తదితరులు ఎన్నికయ్యారు.

## పీజీఆర్ఎస్‌లో వచ్చిన ఫిర్యాదులను
# సత్వరమే పరిష్కరించండి

### జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరి



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి వివిద శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా సచివాలయంలోని గ్రీవెన్స్ హాల్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ, చిత్తూరు ఆర్‌డీఓ శ్రీనివాసులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి అధికారులు పని చేయాలని, ప్రతీ అర్జీకి అర్థవంతమైన సమాదానం ఇస్తూ పరిష్కరించాలని ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందని, ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్రస్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ప్రతివారం సమీక్షించడం జరుగుతుందని, అర్జీలు రీ–ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిద శాఖలకు సంబందించిన అధికారులు పాల్గొన్నారు.

# శ్రీపద్మావతి అమ్మవారి ఆలయ పరిసరాల్లో ఈఓ ఆకస్మిక తనిఖీలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి భక్తుల సౌకర్యార్థం ఆలయం పరిసరాలలో మరింతగా అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ చేపట్టాలని టీటీడీ ఈఓ జె.శ్యామల రావు అధికారులను ఆదేశించారు. టీటీడీ జేఈఓ వి.వీరబ్రహ్మం, టిటిడి అధికారులతో కలిసి ఆయన సోమవారం ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఈఓ మాట్లాడుతూ టిటిడి విజన్‌లో భాగంగా తిరుచానూరు ఆలయం పరిసరాలలో భక్తులలో మరింత భక్తిభావం, ఆహ్లాదాన్ని పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులు సమన్వయంతో మరింత ఆకర్షణీయంగా ,సౌకర్య వంతంగా ఉండేలా ఆర్కిటెక్చర్ నిపుణుల సహకారంతో మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేయాలని సూచించారు. ముందుగా తోళప్ప గార్డెన్‌ను ఈఓ పరిశీలించారు. తోళప్ప గార్డెన్‌లోని కళ్యాణ మండపాలను ఎప్పుడు నిర్మించారు, సౌకర్యాలు ఎలా ఉన్నాయి, కళ్యాణ మండపాలలో తాజా పరిస్థితులు, తదితర అంశాలపై ఇంజనీరింగ్ అధికారులతో ఈఓ మాట్లాడారు. కళ్యాణమండపాలు నిర్మించి ఇప్పటికే 60 సంవత్సరాలు పూర్తి అయినట్లు ఇంజనీరింగ్ అధికారులు ఈవోకు నివేదించారు. మీడియాతో ఈవో మాట్లాడుతూ తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయం టిటిడి ఆలయాల్లో చాలా ముఖ్యమైన ఆలయమని, సరాసరి రోజుకు 25 వేల పైచిలుకు భక్తులు అమ్మవారిని దర్శించుకుంటున్నారన్నారు. భక్తుల రద్దీ రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో పరిమిత స్థలంలోనే టికెట్ల జారీ, లడ్డూ కౌంటర్లు ఉండడం మూలంగా భక్తులకు చాలా ఇరుకుగా ఉండడం వల్ల భక్తులకు అసౌకర్యంగా ఉంటోందన్నారు. ఇప్పటికే ఉన్న పీఏసీని





మరో చోటికి మార్చే ఆలోచన చేస్తున్నామన్నారు. ఆలయ పరిసరాల్లో టౌన్ ప్లానింగ్ నిపుణుల సహకారంతో భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులను కోరారు. ఫ్రైడే గార్డెన్‌ను పరిశీలించారు ఫ్రైడే గార్డెన్‌లో భక్తులు ఆహ్లాదంగా ఉండేలా ఏర్పాట్లు చేసేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సూచించారు. ఆలయ సమీపంలోని టిటిడి స్థలాన్ని, నాలుగు మాడవీధుల్లో అధికారులతో కలిసి కలియ తిరిగారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఏ అండ్ సీఎవో బాలాజీ, సిఈ సత్యనారాయణ, డిప్యూటీ ఈవో గోవింద రాజన్, టౌన్ ప్లానింగ్ ప్రత్యేక అధికారి రాముడులు పాల్గొన్నారు.



# ఏపీ వైపు ప్రపంచ ఆర్థిక దిగ్గజాల చూపు

### కూటమి ప్రభుత్వంలో పెట్టుబడుల వెల్లువ
### యువగళం పాదయాత్రతో వైకాపా కనుమరుగు
### జిల్లా టీడీపీ అధ్యక్షులు సిఆర్.రాజన్



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన ఏడు నెలల కాల వ్యవధిలోనే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ప్రపంచ ఆర్థిక దిగ్గజాలు, పారిశ్రామిక సంస్థలు ముందుకు వస్తున్నాయని టిడిపి జిల్లా అధ్యక్షులు సి ఆర్ రాజన్ పేర్కొన్నారు. సోమవారం నగరం లోని స్థానిక జిల్లా టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్రకుమార్ వెంకటిల, చూడా చైర్మన్ కటారి హేమలత టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, టిడిపి సీనియర్ నాయకులు చంద్రప్రకాష్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బృందం నాలుగు రోజుల దావోస్ పర్యటన విజయవంతం కావడం పై టిడిపి జిల్లా నాయకులు హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, పెట్టుబడులను ఆకర్షించి, రాష్ట్రంలో పరిశ్రమలను నెలకొల్పి, నిరుద్యోగ సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపడంతో పాటుగా, ప్రపంచం లోని ప్రముఖ సంస్థల సీఈవోలు–అధిపతులతో, పలు దేశాల ప్రతి నిధులతో చర్చలు జరిపిన చంద్రబాబు బృందం, మరో వైపు రౌండ్ టేబుల్ సమావేశా లు, సదస్సుల్లో విరామం లేకుండా పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆంధ్ర ప్రదేశ్ బ్రాండ్‌ను కార్పొరేట్ దిగ్గజాల్లో బలంగా నాటారని చెప్పారు. రాష్ట్రంలోని వనరులతో పాటు నైపుణ్యం కలిగిన మానవవనరులు, పౌరసేవల్లో టెక్నాలజీ వినియోగం, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తదితర అంశాలను సీఎం బృందం కార్పొరేట్ దిగ్గజాలముందుంచి, వారిని ఆకర్షించడంలో సఫలీకృతమైందని తెలియ జేశారు. వివిధ రంగాలకు చెందిన దాదాపు 15 ప్రపంచ అత్యున్నత వాణిజ్య సంస్థల అధిపతులతో సమావేశమై ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించారని ఆయన పేర్కొన్నారు.ఇన్నోవేషన్ హబ్‌లు – ఇంక్యుబేటర్ల ఏర్పాటు, స్విస్ వెట్ తరహాలో రాష్ట్రంలో ప్లంబింగ్ ల్యాబ్‌ల ఏర్పాటుకు, శిక్షణ కార్యక్రమాలకు 'స్విస్‌మెన్' కంపెనీ ముందుకు రావాలని ముఖ్యమంత్రి కోరడం ఆయన దూర దృష్టికి నిదర్శనం అన్నారు.

వైకాపా పాలనలో 2019 నుంచి రాష్ట్రంలో చిన్నాభిన్నమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ఏపీ సీఎం చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసి, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిలా కాకుండా సీఎం చంద్రబాబు నాయుడు ప్రజలకు జవాబుదారీగా పాలన కొనసాగిస్తున్నారని చెప్పారు. 2 లక్షల కోట్ల పెట్టుబడిను రాష్ట్రానికి తీసుకొచ్చి, జనవరి 8న పలు ప్రాజెక్టులకు దేశ ప్రధాని నరేంద్ర మోడీచే శంకుస్థాపన చేయించారని గుర్తు చేశారు. ఐదు లక్షల కోట్ల పెట్టుబడులతో ఇప్పటికే రాష్ట్రానికి చేరుకున్న 50 కంపెనీలు స్థాపనతో 40వేల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. నారా లోకేష్ రెండేళ్ల క్రితం యువగళం పాదయాత్రతో.. జనంలోకొచ్చి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఓడించడంలో కీలక పాత్ర పోషించి, తన తండ్రి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి తగ్గ తనయుడిగా గుర్తింపు తెచ్చుకున్నారని,యువగళం పాదయాత్ర రెండేళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో రాష్ట్ర ఐటీ అండ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు శుభాకాంక్షలు తెలిపారు. పట్టు వదలని విక్రమార్కుడిలా తన పాదయాత్రను కొనసాగించి, తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో జోష్ను నింపి, లక్ష్యాన్ని చేరుకున్నారని, రాష్ట్రంలోని 11 ఉమ్మడి జిల్లాల్లో 97 అసెంబ్లీ నియోజకవర్గాలు, 232 మండలాలు, మున్సిపాలిటీ లు, 2,097 గ్రామాల మీదుగా 226 రోజుల పాటు 3132 కి.మీ.ల మేర యువగళం పాదయాత్ర సాగిందని వివరించారు. ప్రజల కష్టాలు వింటూ, కన్నీళ్లు తుడుస్తూ సాగిన యువగళం పాదయాత్ర 2023 సెప్టెంబర్ లో చంద్రబాబు నాయుడు అరెస్ట్ అయ్యే వరకు ఏకబిగిన కొనసాగిందన్నారు. పండుగలు, సెలవులు లేకుండా ఏకబిగిన పాదయాత్రను కొనసాగిన యువగళం పాదయాత్ర, గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని ఓడించడంలో యువగళం కీలకపాత్ర పోషించిందని అన్నారు.


జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో రక్తదాన శిబిరం



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణ సమీపం లోనే మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ చే సోమవారం ఉదయం రక్తదాన శిబిరమును ఏర్పాటు చేయడం జరిగిందని పలమనేరు ప్రభుత్వ వైద్యశాల వారి సహాయముతో ఏర్పాటుచేసిన ఈ శిబిరంలో 35 మంది విద్యార్థులు రక్తమును డొనేట్ చేశారని కళాశాల కరస్పాండెంట్ ఎం రవీంద్రబాబు తెలిపారు. అన్ని దానములలో కెల్లా రక్తదానం చాలా గొప్పదని అనారోగ్యము తో బాధపడుతున్న రోగ గ్రస్తుల ప్రాణాలను కాపాడడంలో రక్తదానమే ప్రధాన విషయమని కావున ఆరోగ్యంగా ఉన్న యువత రక్తదానమునకు ముందుకు రావాలని ఎం. రవీంద్రబాబు పిలుపునిచ్చారు. మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వారు ఈ రక్త దాన శిబిరం ఏర్పాటు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం పట్ల వారిని అభినందించారు. ఈ రక్త దాన శిబిరంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎం. రవీంద్రబాబుతో పాటు చైర్మన్ ఎం ఆర్ సునీల్,అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. లక్ష్మీకాంత్ రెడ్డి, ప్రభుత్వ వైద్యశాల నుండి డాక్టర్ లతా, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఇంచార్జ్ ఎన్ వి కిషోర్, ఈసీఈ, హెచ్ ఓ డి డాక్టర్ ప్రభు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సదాశివేశ్వర స్వామి ఆలయంలో ప్రదోష పూజ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ నగరం చెరువు వద్ద వెలిసిన శిష్ట సౌందర్యవల్లి సమేత సదాశి వేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయం వద్ద నందీశ్వరునికి ప్రదోష పూజ వేద పండితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు కోదండ పాణి మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామానికి అనుకూలంగా బస్ బే నిర్మాణం చేపట్టండి



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** తల్వాయిపాడుకు దూరంగా దూరంగా బస్ బే నిర్మాణం చేపట్టొద్దని తిరపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో గ్రామస్తులు వినతి పత్రం సమర్పించారు . సందర్భంగా వారు మాట్లాడుతూ తల్వాయిపాడు గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో బస్ బే నిర్మాణం ఆపాలని తాల్వపాడు పెన్నేపల్లి మధ్య నిర్మాణం చేపడితే గ్రామస్తులకు కానూరు కానూరు రాజుపాలెం కారుమంచి వారి కండ్రిగ గ్రామాలకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు తల్వాయిపాడు గ్రామానికి దూరంగాబస్ బే నిర్మాణం వల్ల కేవలం కోట్ల రూపాయలు కాంట్రాక్టర్లు సంపాదించుకునే దానికి మాత్రమే ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు గ్రామానికి దూరంగా బస్ బే నిర్మాణంతో పొలాల్లోకి దారి కూడా లేకుండా పోతుందని స్థానికులు ఆందోళన వ్యక్తపరిచారు. అంతక ముందు భారత జాతీయ రహదారుల అధికార సంస్థ తిరుపతి జిల్లా పి.డి వెంకటేశ్వర్లు ని కలిసి వినతిపత్రం సమర్పించారు తల్వాయిపాడు పెన్నె పల్లి వద్ద బస్ బే నిర్మాణం చేపట్టాలని అభ్యర్థించారు పిడి వెంకటేశ్వర్లు పరిశీలించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్మిక సంఘం నేత చాపల వెంకటేశ్వర్లు,మధు,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మైపల్లి సచివాలయానికి ప్రింటింగ్ మిషన్ వితరణ



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని బొమ్మైపల్లి సచివాలయానికి గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్ చంద్ ప్రింటింగ్ మిషన్ ను వితరణగా సోమవారం అందజేశారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది ప్రింటింగ్ మిషన్ ను పరిపాలన సౌలభ్యం కోసం వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ యుగంధర్, టిడిపి నాయకులు సతీష్ నాయుడు, వార్డు మెంబర్లు పయని, నరేష్, ప్రసాద్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు యతీశ్వర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, కుమార్, వెంకటాద్రి, ఏకాంబరం తదితర నాయకులు పాల్గొన్నారు

## విద్యార్థులకు బట్టలు పంపిణీ యువ నేస్తం అసోసియేషన్

**ఏర్పేడు మేజర్ న్యూస్ :** యువనేస్తం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పేడు మండలం చిందేపల్లి ఎస్టీ కాలనీ పిల్లలకు కొత్త బట్టలు. విద్యాసామాగ్రి యువనేస్తం ట్రస్ట్ అధ్యక్షులు వినోద్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగిందని యువనేస్తం అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మధురాంతకం మునిశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా మునిశేఖర్ ,వినోద్ లు మాట్లాడుతూ గిరిజన పిల్లలు బాగా చదువుకుంటేనే ఎస్టీ కాలనీలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. గిరిజనుల అభివృద్ధికి యువనేస్తం అసోసియేషన్ దాతల సహాయంతో కృషి చేస్తుందని తెలిపారు.గిరిజన పిల్లలకు సహాయం చేయడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువనేస్తం అసోసియేషన్ మండల కో ఆర్డినేటర్ అరుణ,మరియు వాలంట్రీలు మౌనిక, తదితరులు పాల్గొన్నారు.



# సీఎం చంద్రబాబు"దావోస్" పర్యటన విజయవంతం

**-టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్**




**తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెట్టుబడులే లక్ష్యంగా వెళ్లిన "దావోస్"పర్యటన విజయవంతం అయిందని టిడిపి సీనియర్ నేత,తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు గొల్ల నరసింహ యాదవ్ స్పష్టం చేశారు.సోమవారం సాయంత్రం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..దావోస్ లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రత్యేకంగా నిలిచిందని ఆనంద వ్యక్తం చేశారు. గతంలో 2019-24 మధ్య ఐదేళ్ల కాలంలో వైసీపీ ప్రభుత్వం నిర్వాకం వల్ల అంధకారం లోకి వెళ్లిన పారిశ్రామిక రంగానికి నూతన వెలుగులు తీసుకురావడానికి తండ్రి కొడుకులు ఇద్దరూ రాత్రి పగలు కష్టపడుతున్నారని అన్నారు. చంద్రబాబు దావోస్ పర్యటనలో రాష్ట్రాన్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో దేశంలోనే అగ్రగామిగా ఆంధ్ర రాష్ట్రాన్ని నిలపడానికి తన వంతు కృషి చేశారని కొనియాడారు.కేవలం రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబడమే కాకుండా ప్రపంచంలోనే మన భారతదేశాన్ని మొదటి స్థానంలో నిలపడానికి ఇతర దేశాల ప్రతినిధులతో సమావేశమవడం.. చంద్రబాబు నాయుడు దూర దృష్టికి నిదర్శనం అన్నారు.ఎన్నికల అప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు యువతకు కల్పించడానికి ఎముకలు కొరికే చలిలో కనీసం స్వెటర్ కూడా వేసుకోకుండా దావోస్ నడివీధుల్లో నడిచి పెట్టుబడి దారుల మనసును దోచడానికి చంద్రబాబు కృషి అభినందనీయం అన్నారు.దావోస్ లో ప్రతిచోట సీఎం చంద్రబాబుకు,మంత్రి లోకేష్ కు అడుగడుగునా ఘన స్వాగతం పలకడం.రాష్ట్ర పురోభివృద్ధికి శుభసూచకం అన్నారు. ఈ సదస్సులో భేటీ అయిన ప్రతి పారిశ్రామికవేత్త.. రాష్ట్రానికి పెట్టుబడి పెట్టడానికి అంగీకారం తెలపడం చంద్రబాబు నాయుడు పైన ఉన్న నమ్మకమన్నారు.మైక్రోసాఫ్ట్ అధినేత బిల్గేట్స్,టాటా గ్రూప్స్ చైర్మన్ చంద్రశేఖరన్ వంటి ప్రపంచ దిగ్గజాలు చంద్రబాబు విజన్ ను మెచ్చుకోవడం గొప్ప విషయం అన్నారు.దావోస్ లో చంద్రబాబు లోకేష్ లను కలిసిన దిగ్గజ పారిశ్రామికవేత్తల పేర్లు కూడా మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి తెలియదని ఎద్దేవా చేశారు.రాష్ట్ర ప్రజలు సంపూర్ణంగా నమ్మి164 స్థానాలు కూటమి ప్రభుత్వానికి ఇచ్చారు. ఆ నమ్మకాన్ని చంద్రబాబు నాయుడు వమ్ము చేయకుండా రాష్ట్ర అభివృద్ధికి, అలాగే రాష్ట్ర ప్రజలకు న్యాయం చేస్తాడని వ్యాఖ్యానించారు. ఒకవైపు అమరావతి,మరోవైపు పోలవరం ప్రధాన అజెండాగా చంద్రబాబు ముందుకు వెళ్తున్నారని స్పష్టం చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఈ ఐదేళ్లలో కచ్చితంగా కల్పిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో శాప్ చైర్మన్ రవి నాయుడు,తిరుపతి జోన్ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణ,నగర పార్టీ జనరల్ సెక్రటరీ మహేష్ యాదవ్,చిత్తూరు రవిశంకర్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## బాలుకు విశిష్ట ప్రశంసా పత్రం



**తొట్టంబేడు మేజర్ న్యూస్:** తొట్టంబేడు మండలం దిగువ సాంబయ్యపాళెం ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న కయ్యూరు బాలసుబ్రహ్మణ్యం అంతర్జాల వేదికగా విశిష్ట అభినందన ప్రశంసాపత్రం అందుకున్నారు. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఆదరణ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన స్వేచ్ఛా స్వాతంత్ర్యం అంశంపై నిర్వహించిన కవితల పోటీల్లో చక్కటి దేశ భక్తి కవితను పంపినందుకు గాను ఈయనకు ఈ విశిష్ట ప్రశంసా పత్రం పంపినట్లు ఆదరణ సంస్థ ఫౌండర్ గొట్టుముక్కల చెన్న కేశవులు తెలియచేసారు. ఈ ప్రశంసా పత్రం రావడం పట్ల బాలును పలువురు అభినందించారు.

## పాడి రైతులను ఆదుకోండి- సిఐటియు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** గొంతువాపు వ్యాధి కారణంగా పశువులను కోల్పోయిన పాడి రైతులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. గడిచిన రెండు నెలల వ్యవధిలో తూర్పు మండలాల్లో గొంతు వాపు వ్యాధి విజృంభించడం వల్ల వందల సంఖ్యలో బర్రెలు, ఆవులు, దూడలు మృతి చెందినట్లు వాపోయారు. ఫలితంగా వాటినే జీవనాధారంగా నమ్ముకుని కుటుంబాలను పోషించుకుంటున్న పాడి రైతులకు తీరని దుఃఖం మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. మృతి చెందిన బర్రెకు రూ.70 వేలు, ఆవుకు రూ. 50 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

## ఉత్తమ సేవలకు పురస్కారాలు అందుకున్న పూతలపట్టు ఏపీఎం సింగన్న



**పూతలపట్టు మేజర్ న్యూస్:** మండలంలో వెలుగు ఏపిఎంగా పని చేస్తున్న సింగన్న మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలు మరియు శ్రీనిధి రుణాలు కోట్ల రూపాయలు ప్రభుత్వం ద్వారా ప్రజలకు సేవలను అందించి విధి నిర్వహణలో చేసిన కృషిని ప్రభుత్వం గుర్తించి జనవరి 26న గణతంత్ర దినోత్సవం రోజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గారి చేతుల మీదుగా ఉత్తమ పురస్కారాలు అందుకోవడం ఏపీ ఓ సింగన్న ఎంతో సంతోషకరంగా ఉందన్నారు అదేవిధంగా మండలములో మహిళా సంఘాలు మరియు మండల ప్రజలు పలువురు సింగన్నను అభినందించి ప్రభుత్వం ద్వారా మరెన్నో ఉత్తమ పురస్కారాలు అందుకోవాలని అన్నారు.



## శివయ్య సేవలో కర్నూలు అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనల మేరకు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు కుడా కర్నూలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ సోమిశెట్టి వెంకటే శ్వర్లుకి దర్శనం ఏర్పాట్లు వాకచర్ల గురప్ప శెట్టి, కొండా సతీష్ కుమార్. వజ్రం కిషోర్. చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తికి చెందిన ఆర్య వైశ్యులు ఎం.సుబ్బారావు, జె.మోహన్ బాబు, గోపి, గోపికృష్ణ టెక్స్‌టైల్స్ అదినేత ప్రసాద్, జి.గురవయ్య శెట్టి పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం సతీమణి నెలవల అమృతసరళమ్మ ఆరోగ్యం కుదుటపడాలని పెళ్లకూరు గ్రామం నందు ఉన్న శివాలయంలో పేరం వెంకటతేజనాయుడు(NRI USA) ఆదేశానుసారం, పైపూరి వెంకటేశ్వర్లు, కోట రమేష్ ఆధ్వర్యంలో అభిషేకం, అర్చన, ప్రేత్యేక పూజలు నిర్వహించి ఆ మహా శివుని ఆశీస్సులు ఎల్ల వేళల నెలవల అమృత సరళమ్మ మీద ఉండాలని, వారు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని ఆ మహా శివుని ప్రార్థించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెళ్లకూరు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.



# రాష్ట్ర అభివృద్ధి సీఎం చంద్రబాబునాయుడు తోనే సాధ్యం

**- నీటి సంఘం అధ్యక్షులు కొండూరు శంకర్ రాజు**

**ఓజిలి, మేజర్ న్యూస్:** రాష్ట్ర అభివృద్ధి, భావితరాల భవిష్యత్తు పై విజన ఉన్న ఏకైక నాయకుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రమేనని నీటి సంఘం అధ్యక్షులు కొండూరు శంకర్ రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఆరు నెలలలో ఓ వైపు అభివృద్ధి, మరో వైపు సంక్షేమం అందిస్తూ అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఘనత సీఎం నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని అన్నారు.రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు పాలనతో ప్రజలకు భరోసా నింపుతుందని ఆయన అన్నారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత సీఎం



చంద్రబాబు నాయుడుదేనని ఆయన అన్నారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో దోచుకొని రాష్ట్రాన్ని అప్పులపాల్జేశారన్నారు. అలాంటి రాష్ట్రా న్ని అభివృద్ధి వైపు తీసుకువెళ్లేందుకు సీఎం చంద్ర బాబు నాయుడు శ్రమిస్తున్నారన్నారు. డీఎస్సీ, లాండ్ టైటిలింగ్ రద్దు, నైపుణ్య శిక్షణ పెంచేందుకు సిల్క్‌సెంటర్లు, పింఛన్ల మొత్తం పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ జరుగుతోందన్నారు.నాడు కట్టెల పొయ్యిలో వంట చేస్తూ మహిళలు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న మహిళల బాధలను గుర్తించిన చంద్రబాబు నాయుడు దీపం పథకంతో 36 లక్షలు ఒకేసారి పంపిణీ చేసి మహిళ జీవితాల్లో వెలుగు నింపారని, నేడు సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా దీపం-2 ద్వారా ఏడాదికి మూడు సిలిండర్లు ఇచ్చిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు.ప్రభుత్వం అందించిన ఈ బృహత్తర పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. దీపం పథకం కేవలం వంటింట్లో వెలగడానికే కాదు.పేదల ఆకలి తీర్చడానికి అని ఆయన అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తారని ఆయన పేర్కొన్నారు. దీపం పథకంతో ప్రతి పేదోడి ఇంట్లో చంద్రబాబుతో దీపావళి వెలుగులు నిండాయని, కూటమి ప్రభుత్వం పాలనలో ప్రజలకు మరెన్నో కానుకలు అందనున్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.నియోజకవర్గా అభివృద్ధి పథంలో ఎమ్మెల్యే డాక్టర్ నెలవలవిజయశ్రీ నడిపిస్తున్నారని మాజీ ఎంపీ సులూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో మండలాన్ని, సులూరుపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు.2014లో ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు టీడీపీ అ?ధికారాన్ని చేపట్టిన వెంటనే 200 రూపాయల నుంచి 2వేల రూపాయలకు పెంచిన ఘనత చంద్రబాబు నాయుడుదేనని, రెండు వేల నుంచి నాలుగు వేల రూపాయలు పింఛన్ పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానికే ఘనత చెందుతుందని ,అధికారులు, నాయకులు సమష్టిగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వచ్చి పింఛన్లను అందిస్తున్నామని ఆయన తెలిపారు.టీడీపీతోనే ప్రజా సంక్షేమం సాధ్యమని ఆయన పేర్కొన్నారు.వృద్ధులను ఆదుకోవాలనే సంకల్పంతో 200 నుంచి ఏకంగా పదిరెట్లు పెంచి ప్రతి ఇంట్లో పెద్ద కుమారుడై చంద్రబాబు నిలిచారన్నారు. కానీ 2019 ఎన్నికల ప్రచారం సీఎం జగన్‌రెడ్డి 3వేలుకు పెంచుతానని హామీఇచ్చి అధికారంలోకి రాగానే విడతల వారి పద్ధతిని అవలంభించడం సిగ్గు చేటన్నారు. మారుమూల పల్లెలో కూడా టీడీపీ హయాంలో తారు, సిమెంటు రోడ్లు వేశారని గుర్తుచేశారు. అప్పుడు వేసిన రోడ్లే తప్పా ఏ ఒక్కరోడ్డు వైసీపీ ప్రభుత్వంలో వేయలేదన్నారు

రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఒకటో తారీకున అవ్వాతాతల ఇళ్ళ ముందు తెల్లవారకముందు పింఛన్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.సమాజం, వ్యవస్థ, నాయకుల మీద గౌరవమున్న వ్యక్తి ముఖ్యమంత్రి అయితే పరిపాలన ఏవిధంగా ఉంటుందో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చూ పుతున్నారని అన్నారు. సులూరుపేట నియోజకవర్గాన్ని జిల్లాలోని నంబర్ వన్ స్థానంలో గ్రామాల అభివృద్ధి, నియోజకవర్గ అభివృద్ధి పథంలో నడిపిస్తారని సంతోషం వ్యక్తం చేశారు.

# కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

**-జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్**

**తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్ :** వివిధ ప్రభుత్వ శాఖలో పనిచేసే కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. సోమవారం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ టేబుల్ క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు.కాంట్రాక్ట్ కార్మికులు తమ ఎదుర్కొంటున్న పలు సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తాను కార్మికుల పక్షమని కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తన వంతు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.టేబుల్ క్యాలెండర్ ఏర్పాటు చేయడం వల్ల కాంట్రాక్ట్ కార్మికులకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలోకాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ అమరావతి జేఏసీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు గోపీనాథ్ రెడ్డి,కార్యదర్శి సత్యనారాయణ, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు షేక్ కరీముల్లా,కార్యదర్శి హేమంత్ కుమార్, కోశాధికారి జయశంకర్,వైస్ ప్రెసిడెంట్ అంకయ్య,దేవ,శివకుమార్, రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఏపీ వైపు ప్రపంచ ఆర్థిక దిగ్గజాల చూపు

**- కూటమి ప్రభుత్వంలో పెట్టుబడుల వెల్లువ**

**- యువగళం పాదయాత్రతో వైకాపా కనుమరుగు**

**- జిల్లా టిడిపి అధ్యక్షులు సిఆర్ రాజన్**



**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన ఏడు నెలల కాల వ్యవధిలోనే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ప్రపంచ ఆర్థిక దిగ్గజాలు, పారిశ్రామిక సంస్థలు ముందుకు వస్తున్నాయని టిడిపి జిల్లా అధ్యక్షులు సి ఆర్ రాజన్ పేర్కొన్నారు. సోమవారం నగరం లోని స్థానిక జిల్లా టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ వెంకటిల, చూడా చైర్మన్ కటారి హేమలత టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, టిడిపి సీనియర్ నాయకులు చంద్రప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బృందం నాలుగు రోజుల దావోస్ పర్యటన విజయవంతం కావడం పై టిడిపి జిల్లా నాయకులు హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, పెట్టుబడులను ఆకర్షించి, రాష్ట్రంలో పరిశ్రమలను నెలకొల్పి, నిరుద్యోగ సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపడంతో పాటుగా, ప్రపంచం లోని ప్రముఖ సంస్థల సీఈవోలు-అధిపతులతో, పలు దేశాల ప్రతినిధులతో చర్చలు జరిపిన చంద్రబాబు బృందం.., మరోవైపు రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సుల్లో విరామం లేకుండా పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.., ఆంధ్రప్రదేశ్ బ్రాండ్?ను కార్పొరేట్ దిగ్గజాల్లో బలంగా నాటారని చెప్పారు. రాష్ట్రంలోని వనరులతో పాటు నైపుణ్యం కలిగిన మానవవనరులు, పౌరసేవల్లో టెక్నాలజీ వినియోగం, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తదితర అంశాలను సీఎం బృందం కార్పొరేట్ దిగ్గజాలముందుంచి.., వారిని ఆకర్షించడంలో సఫలీకృతమైందని తెలియజేశారు. వివిధ రంగాలకు చెందిన దాదాపు 15 ప్రపంచ అత్యున్నత వాణిజ్య సంస్థల అధిపతులతో సమావేశమై ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించారని ఆయన పేర్కొన్నారు.ఇన్నోవేషన్ హబ్‌లు - ఇంక్యుబేటర్ల ఏర్పాటు, స్విస్ వెట్ తరహాలో రాష్ట్రంలో ప్లంబింగ్ ల్యాబ్‌ల ఏర్పాటుకు, శిక్షణ కార్యక్రమాలకు 'స్విస్‌మెన్' కంపెనీ ముందుకు రావాలని ముఖ్యమంత్రి కోరడం ఆయన దూర దృష్టికి నిదర్శనం అన్నారు. వైకాపా పాలనలో 2019 నుంచి రాష్ట్రంలో చిన్నాభిన్నమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ఏపీ సీఎం చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసి, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిలా కాకుండా సీఎం చంద్రబాబు నాయుడు ప్రజలకు జవాబుదారీగా పాలన కొనసాగిస్తున్నారని చెప్పారు. 2 లక్షల కోట్ల పెట్టుబడిను రాష్ట్రానికి తీసుకొచ్చి, జనవరి 8న పలు ప్రాజెక్టులకు దేశ ప్రధాని నరేంద్ర మోడీచే శంకుస్థాపన చేయించారని గుర్తు చేశారు. ఐదు లక్షల కోట్ల పెట్టుబడులతో ఇప్పటికే రాష్ట్రానికి చేరుకున్న 50 కంపెనీలు స్థాపనతో 40 వేల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. నారా లోకేష్ రెండేళ్ల క్రితం యువగళం పాదయాత్రతో.. జనంలోకొచ్చి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఓడించడంలో కీలక పాత్ర పోషించి, తన తండ్రి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి తగ్గ తనయుడిగా గుర్తింపు తెచ్చుకున్నారని,యువగళం పాదయాత్ర రెండేళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో రాష్ట్ర ఐటీ అండ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు శుభాకాంక్షలు తెలిపారు. పట్టు వదలని విక్రమార్కుడిలా తన పాదయాత్రను కొనసాగించి, తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో జోష్ను నింపి, లక్ష్యాన్ని చేరుకున్నారని, రాష్ట్రంలోని 11 ఉమ్మడి జిల్లాల్లో 97 అసెంబ్లీ నియోజకవర్గాలు,232 మండలాలు, మున్సిపాలిటీలు, 2,097 గ్రామాల మీదుగా 226 రోజులపాటు 3132 కి.మీ.ల మేర యువగళం పాదయాత్ర సాగిందని వివరించారు. ప్రజల కష్టాలు వింటూ, కన్నీళ్లు తుడుస్తూ సాగిన యువగళం పాదయాత్ర 2023 సెప్టెంబర్‌లో చంద్రబాబు నాయుడు అరెస్ట్ అయ్యే వరకు ఏకబిగిన కొనసాగిందన్నారు. పండుగలు, సెలవులు లేకుండా ఏకబిగిన పాదయాత్రను కొనసాగిన యువగళం పాదయాత్ర.., గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని ఓడించడంలో యువగళం కీలకపాత్ర పోషించిందని అన్నారు.

# ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ప్రకాష్, షేక్ సలీం

**- కోశాధికారిగా కృపానందరెడ్డి**

**- గౌరవాధ్యక్షులుగా సాటి గంగాధరం**

**- మిగిలిన అన్ని పదవులూ ఏకగ్రీవం**







**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఏపీడబ్ల్యూజేఎఫ్ ఎన్నికలకు సంబంధించి గౌరవాధ్యక్షులుగా సాటి గంగాధరం ( ఆంధ్రప్రభ బ్యూరో, చిత్తూరు ), అధ్యక్షులుగా బి ప్రకాష్ ( సీకేఎన్ న్యూస్, చిత్తూరు ) ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం స్థానిక ఎమ్మెస్సార్ మున్సిపల్ కాంప్లెక్స్ లో గల ఏపిడబ్ల్యూజేఎఫ్ చిత్తూరు జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యవర్గ ఎన్నికల నామినేషన్ దాఖలు కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో జిల్లా అధ్యక్ష పదవితో పాటు మిగిలిన అన్ని పదవులకు ఒక్కో నామినేషన్ చొప్పున మాత్రమే దాఖలయ్యాయి. దీంతో జిల్లా అధ్యక్షులుగా బి ప్రకాష్ తో పాటు, ప్రధాన కార్యదర్శిగా షేక్ సలీం ( ఎన్ టివి, పుంగనూరు ), కోశాధికారిగా పి. కృపానందరెడ్డి ( నేటి మనదేశమ్ దినపత్రిక, చిత్తూరు ), వర్కింగ్ ప్రెసిడెంట్ గా గిరిశేఖర్ ( ఆంధ్రజ్యోతి, పుంగనూరు ), ఉపాధ్యక్షులుగా పి. రాజేంద్రనాయుడు ( టీవీ 5 చిత్తూరు ), ఆర్ చంద్ర ( వార్త, తవణంపల్లి కాణిపాకం ), ఈ దేవరాజులు ( ప్రజాశక్తి, ఎస్ఆర్ పురం ), మహమ్మద్ సైపుల్ల ( ఆర్ టివి, పుంగనూరు ), జగన్నాథరెడ్డి( సికేఎన్ న్యూస్ కుప్పం ), జి లక్ష్మీనారాయణ ( సుమన్ టీవీ, కుప్పం ) ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నరేంద్రబాబు ( ప్రజాశక్తి, రామకుప్పం ), ప్రచార కార్యదర్శిగా ఎస్జే దినేష్ కుమార్ ( కురుక్షేత్రం, చిత్తూరు ), ఎన్నికయ్యారు. అదే విధంగా జిల్లా సంయుక్త కార్యదర్శులుగా ఎం శ్రీనివాసులు ( ప్రజాశక్తి, పుంగనూరు ), కే రామయ్య ( వార్త, పుంగనూరు ), టీఎస్ విజయ్ ( హెచ్ఎం టీవీ, కార్వేటినగరం ), యాదవేంద్రరెడ్డి ( పిసిఎన్ న్యూస్, చిత్తూరు), గందోడి హరిప్రసాద్ ( కురుక్షేత్రం ఎడిటర్, చిత్తూరు ), కేజీ నాగరాజు ( మనం దినపత్రిక కుప్పం ), ఏ జయప్రకాష్ ( ప్రైమ్ - 9 న్యూస్, జీడి నెల్లూరు ), గౌరవ న్యాయ సలహాదారులుగా ప్రకాష్ ( సాక్షి, పుంగనూరు ), గౌరవ సలహాదారులుగా ముత్యాలు కేసి టీవీ అధినేత ) ప్రభునాయుడు ( పిసిఎన్ న్యూస్ అధినేత చిత్తూరు ), బి జగదీష్ ( సికేఎన్ న్యూస్ ఎడిటర్, చిత్తూరు ), వి కృష్ణ ( ఫ్రీ లాన్సర్/ సీనియర్ జర్నలిస్ట్ ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర ఎన్నికల పరిశీలకులుగా చంద్రమోహన్, జిల్లా ఎన్నికల అధికారులుగా సాటి గంగాధరం, చల్లా జయచంద్ర వ్యవహరించారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ జిల్లా నూతన కార్యవర్గ కమిటీ ప్రతినిధులు తమ రెండేళ్ల పదవి కాలంలో జర్నలిస్టులకు తలెత్తే అన్ని సమస్యలను పరిష్కరించాలన్నారు. అదే విధంగా జిల్లాలో ఏపీడబ్ల్యూజేఎఫ్ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఏ రాష్ట్ర నాయకులు కవరకుంట్ల జయరాజ్, సీనియర్ జర్నలిస్టులు కృష్ణ, కేశవులు, కడియాల మహేష్ బాబు, మునిరాజులు, ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్కూళ్లపై పర్యవేక్షణకు క్లస్టర్ విధానం



**-విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉంటే సమీప పాఠశాలల్లో విలీనం**

**ప్రభుత్వ పాఠశాలలో విద్యను బలోపేతం చేయడమే లక్ష్యంగా విద్యాశాఖ ముందుకు సాగుతుంది**

**-పాఠశాల విద్యలో మార్పులపై అవగాహన కార్యక్రమంలో కమిషనర్ , రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు**



**తిరుపతి బ్యూరో ,మేజర్ న్యూస్ :** పాఠశాలలపై పర్యవేక్షణ పెంచేందుకు క్లస్టర్ విధానాన్ని తీసుకొచ్చినట్లు రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వి.విజయరామరాజు పేర్కొన్నారు.సోమవారం స్థానిక మహతి ఆడిటోరియంలో పాఠశాల విద్య బలోపేతం, నూతన విద్యా విధానం పై రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు తిరుపతి, చిత్తూరు జిల్లాల కలెక్టర్లు డా. ఎస్ వెంకటేశ్వర్, సుమిత్ కుమార్, తిరుపతి, చిత్తూరు జిల్లాల విద్యాశాఖాధికారులు కె వి ఎన్ కుమార్, వరలక్ష్మి, ఎంఈఓలు, క్లస్టర్ హెచ్ఎం లతో కలిసి ప్రాంతీయ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ డైరెక్టర్ మాట్లాడుతూ.. పాఠశాల విద్యలో తీసుకొస్తున్న మార్పులు, జీఓ 117 రద్దు, నూతనంగా తీసుకొచ్చిన క్లస్టర్ విధానంతో కలిగే ప్రయోజనాలు తదితర వాటి గురించి కమిషనర్ వివరించారు. స్కూల్ క్లస్టర్ విధానంలో ఆ క్లస్టర్ పరిధిలోని స్కూళ్లపై మండల స్థాయి అధికారి పర్యవేక్షణ చేస్తున్నారని, దీని వల్ల సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. అందుకే క్లస్టర్ విధానాన్ని తీసుకొచ్చామని, దీని వలన ఆయా క్లస్టర్ పరిధిలోని స్కూళ్లపై ఆ క్లస్టర్ హెచ్ఎం లు ప్రతి రోజు పర్యవేక్షణ చేయడంతో ప్రయోజనం ఉంటుందన్నారు. అయితే ఇక్కడ ఎం ఈఓలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు ఉంటాయని, ఎవరు ఆందోళన చెందకూడదని, ఎంఈఓల పవర్స్ వారికే ఉంటాయని చెప్పారు.ఇకపై మండల విద్యాధికారుల బదిలీలకు కౌన్సెలింగ్ ఉండదని, తహసీల్దార్లు, ఎంపీడీఓల బదిలీల మాదిరిగానే ఉంటాయన్నారు. స్కూళ్ల ఎన్రోల్మెంట్లో తప్పులు ఉంటున్నాయని, వాస్తవమైన వివరాలు మాత్రమే ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు.

**ప్రతి పంచాయతీకి ఓ మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు**

ప్రతి గ్రామ పంచాయతీలో ఓ మోడల్ ప్రైమరీ పాఠశాల ఏర్పాటు చేస్తామని పాఠశాల విద్య కమిషనర్ చెప్పారు. ఎక్కడైనా విద్యార్థులు తక్కువగా ఉంటే అక్కడి 3,4,5 తరగతులను 2,3 కి.మీ దూరంలో ఉండే మోడల్ ప్రైమరీ స్కూళ్లకు పంపించేటట్లు అధికారులు విద్యార్థుల తల్లిదండ్రులను ఒప్పించాలని, పిల్లలకు అవసరమైన రవాణా చార్జీలు సైతం ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పాలన్నారు. ప్రాథమికోన్నత పాఠశాలలను ఇకపై కొనసాగించే ఉద్దేశం లేదన్నారు. మోడల్ ప్రైమరీ స్కూల్ విధానంలో ప్రతి తరగతికి ఒక టీచర్ ఉంటారని, పిల్లలకు కూడా మంచి విద్య అందుతుందన్నారు. ఏకోపాధ్యాయ స్కూళ్లను బేసిక్ ప్రైమరీ స్కూళ్లుగా మార్పు చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో ఆదర్శపాఠశాల: పాఠశాల కేంద్రంగా అమలవుతున్న విద్యా విధానాలు క్షేత్ర స్థాయిలో ఆచరణాత్మకంగా సత్ఫలితాలు సాధించాలని తెలిపారు. పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విద్యాశాఖ అధికారులకు, ప్రధానోపాధ్యాయుకు పిలుపునిచ్చారు. తిరుపతి చిత్తూరు జిల్లా విద్యాశాఖ అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో జీవో నం.117 ఉపసంహరణ, అనంతరం పరిణామాలు, ప్రత్యామ్నాయ పరిస్థితులపై చర్చించారు. ప్రతి గ్రామంలో ఆదర్శ ప్రాథమిక పాఠశాల అవసరం ఉందన్నారు. పాఠశాలల్లో పిల్లల సంఖ్య తక్కువగా ఉన్న చోట రెండు గ్రామాలకు కలిపి ఒకే చోట ప్రాథమిక ఆదర్శ పాఠశాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో 80 మంది విద్యార్థుల సంఖ్య తగ్గకుండా పాఠశాలను ఏర్పాటు చేసి, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చూడాలన్నారు. తిరుపతి జిల్లాలోని కొన్ని మండలాల్లో బోగస్ విద్యార్థుల ఎన్రోల్మెంటు సంఖ్య 2 వేలకు పైగానే ఉందని, ఈ విషయంలో సంబంధిత అధికారులను, పాఠశాలల ప్రధానోపాధ్యాయులపై వేటు తప్పదని హెచ్చరించారు.

**ప్రభుత్వ పాఠశాలల్లో విద్య బలోపేతమే లక్ష్యం**

ప్రభుత్వ పాఠశాలలో విద్యను బలోపేతం చేయడమే లక్ష్యంగా విద్యాశాఖ ముందుకు సాగుతుందని అన్నారు. విద్యను బలోపేతం చేసేందుకు మానవవనరుల విభాగంలో భాగస్వామ్యమయిన మేధావి వర్గంతో అవగాహనతో కూడిన శిక్షణా కార్యక్రమాన్ని చేపట్టినట్టు చెప్పారు. ఎంపీయూపీ పాఠశాలలో 6, 7, 8 తరగతులు ఉన్నచోట విద్యార్థుల సంఖ్యను బట్టి ఉన్నత పాఠశాలలను ఏర్పాటు చేయాలన్నారు. నూతన ప్రతిపాదిత విద్యావిధానంలో విద్యార్థుల సంఖ్య ఆధారంగా శాటిలైట్ ఫౌండేషన్, మోడల్ ప్రైమరీ, బేసిక్ ప్రైమరీ హైస్కూల్ పాఠశాలలను ఉన్నతీకరణ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి మున్సిపల్ కమిషనర్ మౌర్య , గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, తిరుపతి, శ్రీకాళహస్తి ఆర్ డి ఓ లు రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, కడప ఆర్జేడీ శామ్యూల్, డిప్యూటీ డీఈఓలు, ఎంఈఓలు, క్లస్టర్ హెచ్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.



# ఇంటిపై సోలార్‌ను అమర్చుకోండి విద్యుత్ ఆదా చేసుకోండి

**- గుంజర్లపల్లె సర్పంచ్.విజయరామిరెడ్డిలి(జానీ )**

**శాంతిపురం మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు పెద్దలు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కుప్పం నియోజకవర్గంలో లిపైలట్ ప్రాజెక్టుగా 100% సోలార్ విద్యుత్ వినియోగం జరగాలనిలి దృడనిత్యంతో అనుకున్న కార్యక్రమాన్ని సోమవారం గుంజార్లపల్లి పంచాయతీ లిపెద్ద బొమ్మనపల్లిలి గ్రామంలో సర్పంచ్ విజయరామిరెడ్డి (జానీ ) ఆధ్వర్యంలో లిరైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ తమ సర్వీసు నెంబరు కరెంట్ బిల్లు అందించి వంద శాతం సబ్సిడీతో ప్రతి ఇంటి మీద సోలార్ ప్లేట్లను ఏర్పాటు చేసుకోవాలని ఇందువల్ల విద్యుత్తు ఆదా కావడమే కాకుండా సోలార్‌లో మిగులు విద్యుత్తును కూడా తిరిగి రాష్ట్ర ప్రభుత్వానికి అమ్మే విధంగా ఒక అద్భుతమైన ఆలోచనకు శ్రీకారం చుట్టిన ఉన్నతమైన పేద ప్రజల నాయకుడు చంద్రబాబు నాయుడుని స్థానిక సర్పంచ్ విజయరామరెడ్డి (జానీ) కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెస్కో లైన్మెన్ రాము. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకుడు ఆనంద్ రెడ్డి, పెద్ద బొమ్మనపల్లి గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.